తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రాంత జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

బుధవారం
25 నవంబర్ 2026

పేజీలు - 12





నిధుల వేటలో ముందంజ

అభివృద్ధిలో దూకుడు

అభివృద్ధికి గండ్ర మార్క్.. భూపాలపల్లికి నిధుల వరద..

ఒకవైపు అభివృద్ధి పనులకు భారీగా నిధులు తీసుకొస్తూ.. మరోవైపు అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల ఫలాలను చేరువ చేస్తూ భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు.. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రహదారులు, సాగునీటి సౌకర్యాలు, నాణ్యమైన వైద్యం, విద్య అందించడంతోపాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తున్నారు..

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేయడంతోపాటు, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు.. అభివృద్ధి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు.. దీంతో భూపాలపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమాంతరంగా సాగుతున్నాయి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):

వైద్య రంగానికి కొత్త ఊపిరి.. రూ.16 కోట్లకుపైగా వైద్య పరికరాలు..

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని బలోపేతం చేసేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఆసుపత్రిలో 203 మంది వైద్యులు, సిబ్బంది పోస్టులను అందుబాటులోకి తీసుకురావడంతోపాటు సుమారు రూ.12 కోట్లతో ఎంఆర్ఐ మిషన్, రూ.3.40 కోట్లతో సీటీ స్కాన్ యంత్రం, రూ.68 లక్షలతో వెంటిలేటర్, 165 రకాల వైద్య పరీక్షలు నిర్వహించే యంత్రాలను సమకూర్చడంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సఫలీకృతులయ్యారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్య భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. మిగతా 10లో..

- వైద్యం, విద్య, సాగునీరు, రహదారుల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి..
- సంక్షేమ పథకాల అమలులోనూ ప్రత్యేక చొరవ..
- మిగిలిన రెండేళ్లలో మరిన్ని అభివృద్ధి పనులే లక్ష్యం..



ప్రజల భద్రతే లక్ష్యంగా గ్రామాల్లో పోలీసుల విస్తృత తనిఖీలు

- చిన్నఎల్లాపూరంలో పోలీసుల కార్డన్ సెర్చ్

గూడూరు, నవంబర్24 (జనంసాక్షి): ప్రజల భద్రతే లక్ష్యంగా గ్రామాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని గూడూరు సిఐ వర్స వినయ్ కుమార్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి పోలీసులు నిరంతరం తనిఖీల్లో భాగంగా గురువారం గూడూరు మండలం చిన్నఎల్లాపూర్ గ్రామంలో ఉదయం 5గంటల నుంచి 7 గంటల వరకు సీఐ గుడూరు ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 ఇళ్లను తనిఖీ చేసి, గ్రామంలోని వాహనాలు, అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై క్షుణ్ణంగా పరిశీలన చేపట్టారు. తనిఖీల్లో సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 20 మిగతా 10లో..

ఒకే సంతకం... ఎన్నో రూపాలు..!

లక్ష్మీదేవిపేట సర్పంచ్ సంతకంపై అనుమానాలు

- ఫోర్జరీ జరిగిందంటూ ప్రజల ఆరోపణలు
- పత్రికల్లో కథనాలు వచ్చినా కదలని అధికార యంత్రాంగం
- డీఎల్‌పీఓ, డీపీఓ మౌనం వెనుక అంతర్యమేమీ..?
- ఫోరెన్సిక్ నిపుణులతో విచారణ జరిపించాలని పలువురి డిమాండ్





వెంకటాపూర్, నవంబర్ 24 (జనం సాక్షి) : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవీ పేట గ్రామ పంచాయతీ వ్యవహారం ఇప్పుడు మండలంలో హాట్ టాపిక్‌గా మారింది. గ్రామ అభివృద్ధి కోసం వచ్చిన నిధులు సక్రమంగా ఖర్చు అవుతున్నాయా? లేదా..?అనే ప్రశ్న ఆ గ్రామంలో ప్రతి ఇంట్లో వినిపిస్తోంది. పంచాయతీ పాలనలో పారదర్శకత కొరవడిందని, సర్పంచ్ సంతకాల విషయంలో తీవ్ర అనుమానాలు ఉన్నా యని గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఈ అంశంపై నిజని ర్ధారణ జరగాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

సర్పంచ్ సంతకాలపై అనేక అనుమానాలు

గ్రామస్థులు చెబుతున్న ప్రధాన అనుమానం సర్పంచ్ సంతకాలపైనే ఉంది.పంచాయతీ బిల్లులు, చెక్కులు, తీర్మాన పుస్తకాలు, నిధుల విడుదల పత్రాల్లో సర్పంచ్ సంతకం ఒక్కో చోట ఒక్కోలా ఉందని ఆరోపిస్తున్నారు.ఒక పత్రంలో ఒక విధంగా, మరో పత్రంలో మరో విధంగా సంతకం ఉండటం చూసి గ్రామస్థులు మిగతా 10లో..

డిగ్రీ కళాశాల,జడ్పీస్స్ పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



బజార్హత్నూర్ నవంబర్ 23(జనం సాక్షి):- ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని ఇచ్చోడ మండలం లోని కొకస్ మన్నూర్ గ్రామం శివరాంలో జాతీయ రహదారికి సమీపం లోని రాణి జినింగ్ కాటన్ ప్రెసింగ్ ఫ్యాక్టరీ ఆనుకొని ఉన్న 2 ఎకరాల 30 గుంటల ప్రభుత్వ స్థలంలో సోమవారం రోజు డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణానికి రూ. 2 కోట్లతో నిర్మిస్తామని అన్నారు. అలాగే డిగ్రీ కళాశాలను పీజీ కళాశాలగా మారుస్తాం అని అన్నారు. ఇచ్చోడా మండల కేంద్రం లో రూ. 5 కోట్లతో జడ్పీస్స్ పాఠశాల భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాలను సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అధికారులతో కలిసి పరిశీలించారు.

నేను చదివిన ఈ పాఠశాలను అద్భుతంగా అభివృద్ధి చేస్తాను

ఇచ్చోడ మండల కేంద్రంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. విద్యాభివృద్ధికి కచ్చితంగా అన్ని రకాలుగా అండగా ఉంటానని తెలిపారు. నేను చదివిన ఈ పాఠశాలను అద్భుతంగా అభివృద్ధి చేస్తానన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాయంపేట మండల సమైక్యలో ఏం జరుగుతుంది?

అకౌంటెంట్ కుర్చీ కోసం పొలిటికల్ వార్ సంతకాల సేకరణ కోసం గ్రామాల బాట పట్టిన ఎమ్మెస్ ప్రెసిడెంట్

ఎంక్వయిరీ అయ్యేదాకా ఎందుకు ఆగట్లేదు ఈ వ్యవహారాన్ని వెనకుండి నడిపిస్తున్న లీడర్లు ఎవరు?



శాయంపేట, నవంబర్ 24 (జనం సాక్షి) శాయంపేట సురేఖ మండల సమైక్య గత వారం రోజులుగా వార్తల్లో నిలుస్తు మండలంలో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే శాయంపేట సురేఖ మండల సమైక్యలో అవినీతి ఆరోపణలు చేస్తూ ఇటీవల ఎమ్మెస్ ప్రెసిడెంట్ సుమలత మీడియా ముందుకు వచ్చి చెప్పింది. ఏపీఏం, అకౌంటెంట్, ఎమ్మెస్ సెక్రటరీ, ఎమ్మెస్ కోశాధికారి నలుగురు కలిసి తనను పట్టించుకోవడంలేదని, ఏ లెక్కలు చెప్పడం లేదంటూ కంప్లైంట్‌లో పేర్కొన్నది. అయితే అసలు విషయం మరొకటి తెలుస్తున్నది,ఈ మొత్తం వ్యవహారం వెనక పొలిటికల్ వార్ జరుగుతున్నట్లుగా ఆరోపణలు వస్తున్నాయి. ఎమ్మెస్ ప్రెసిడెంట్ ఇచ్చిన కంప్లైంట్ పై ఇంకా అధికారులు ఎంక్వయిరీ షురూ చేయలేదు, కానీ ఇంతలోనే ఎమ్మెస్ అకౌంటెంట్ కుర్చీ నాదంటే నాదేనంటూ కొందరు బహిరంగంగా చెప్పుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఎమ్మెస్ అకౌంటెంట్ కుర్చీని ఖాళీ చేయాలని ఉద్దేశంతో ఎమ్మెస్ అధ్యక్షురాలితోపాటు మరికొందరు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వివోఏలు కలిసి గ్రామాల్లో వివో అధ్యక్షురాళ్ల ఇంటికి వెళ్తున్నారు, ఎమ్మెస్ అకౌంటెంట్ ఉద్యోగం పోయింది, మీరు సంతకాలు చేస్తే మేమే ఇకనుంచి ఎమ్మెస్ అకౌంటెంట్ అంటూ వాళ్లతో తెల్ల కాగితాలపై సంతకాలు తీసుకుంటున్నారు అనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయం ఇప్పుడు మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెస్ అకౌంటెంట్ ఉద్యోగం తొలగించడం, మళ్లీ ఆ కుర్చీలో వేరొకరిని పెట్టడం ఇంత ఈజీనా అని మండలంలో చర్చ జరుగుతుంది. అంటే ఇంతకుముందు చేసిన అవినీతి ఆరోపణలన్నీ కేవలం ఎమ్మెస్ అకౌంటెంట్ కూర్చి కోసమేనా, నిజంగా అవినీతి జరిగితే ఎంక్వైరీ అయ్యేదాకా ఆగాలి కానీ, గ్రామాల్లో తిరుగుతూ ఈ సంతకాల సేకరణ చేయడం ఏంటి, దీని వెనకాల ఉండి నడిపిస్తున్న లీడర్లు ఎవరు, అని మండలంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. మొత్తంగా ఈ విషయాన్ని పరిశీలిస్తే శాయంపేట వడ్ల కొనుగోలు కేంద్రానికి, ఎమ్మెస్ ప్రెసిడెంట్ అవినీతి ఆరోపణలకు, ఎమ్మెస్ అకౌంటెంట్ కుర్చీకి మధ్య ఏదో పెద్ద మతలబ్ నడుస్తున్నదని మండల ప్రజల మధ్య చర్చ జరుగుతున్నది.

బాధిత కుటుంబానికి అండగా 12వ వార్డ్ మెంబర్ రజిని సతీష్ కుమార్

రూ.5 వేల నగదు, 50 కిలోల బియ్యం అందజేత



ఆత్మకూరు, నవంబర్ 24 (జనం సాక్షి): హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామానికి చెందిన మేడ నాగరాజు (తండ్రి మేడ రమేష్) ఈ నెల 17న మృతి చెందడంతో, ఆయన కుటుంబాన్ని 12వ వార్డు సభ్యురాలు అర్షం రజిని సతీష్ కుమార్ పరామర్శించి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ రూ.5 వేల నగదు, 50 కిలోల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రజిని సతీష్ కుమార్, కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి తమ వంతు సహాయం అందించడం ద్వారా బాధిత కుటుంబాలకు కొంత ఊరట కలుగుతుందని తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో అర్షం మహేందర్, కిన్నెర రాజేందర్, శేఖర్, అశోక్, రాజేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడుతున్న దేవాలయాలు



ఆత్మకూర్, నవంబర్ 24 (జనం సాక్షి): పంచలింగాల శివాలయంలో వేద పండితులు రవీంద్ర శర్మ పర్యవేక్షణలో పండితుల బృందం పంచలింగాలకు పంచ అమృతాలతో అభిషేకాలు, రుద్రాభిషేకాలు భక్తులు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎంపీడీవో కార్యాలయం సూపర్డెంట్ శ్రీనివాసులు దంపతులు విశేష అభిషేకాలు నిర్వహించారు. ఆత్మకూరు ఎస్సైలు, ఆత్మకూరు సర్పంచ్ దంపతులు పర్వతగిరి మహేశ్వరి రాజు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నాలుగు గంటల నుండి అభిషేకాలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం ఏడు గంటలకు జ్వాలా తోరణం, ఆకాశదీపం, దీపాలంకరణ నిర్వహిస్తారు. రేణుక ఎల్లమ్మ దేవాలయంలో పవన్ కుమార్ శర్మ పర్యవేక్షణలో భక్తులు ప్రత్యేక పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు అయ్యారు. శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో విశేష పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తులు సామూహికంగా నిర్వహించారు. వేద పండితులు ఆరుట్ల మాధవమూర్తి పర్యవేక్షణలో ఎంతో భక్తిశ్రద్ధలతో భక్తులు నిర్వహించారు.

కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయం వద్ద పాల వితరణ



కాళేశ్వరం , నవంబర్ 24 , (జనం సాక్షి) జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ త్రివేణి సంగమ క్షేత్రం కాళేశ్వరంలోని శ్రీ ఆది ముక్తేశ్వర స్వామి, బాలాలయం వద్ద కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం గ్రామ ఉప సర్పంచ్ సుధీర్ కుమార్ 30 లీటర్ల పాలను వితరణ చేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తుగా తరలి రావడంతో దర్శనానికి, అభిషేకాలకు క్యూలైన్లలో వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో భక్తులకు ఇబ్బంది కలగకుండా ఉప సర్పంచ్ సుధీర్ కుమార్ భక్తులకు పాలు పంపిణీ చేశారు. కార్తీక పౌర్ణమి వంటి పవిత్రమైన రోజుల్లో భక్తులకు సేవ చేసే అవకాశం లభించడం సంతోషంగా ఉందని సుధీర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, ధర్మకర్తలు, భక్తులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ జీవిత బీమాను సద్వినియోగం చేసుకోవాలి

పాపయ్యపేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్



చెన్నారావుపేట, నవంబర్ 24(జనం సాక్షి): ఇందిరమ్మ జీవిత బీమాను సద్వినియోగం చేసుకోవాలని పాపయ్యపేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ అన్నారు. మండలంలోని పాపయ్యపేట గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.18 నుండి 59 సంవత్సరాలు వున్న ప్రతి ఒక్క రేషన్ కార్డు లబ్ధిదారులు ఈ పథకానికి అర్హులని ప్రతి ఒక్కరూ విధిగా గ్రామపంచాయితీ కార్యాలయం వద్దకు వచ్చి ఆన్ లైన్ చేసుకోవాలన్నారు. కుటుంబ యజమాని ఒకవేళ చనిపోతే రూ 5 లక్షల బీమా డబ్బులు నామినికి అందచేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డు ఉన్నవారు ఆన్ లైన్‌లో నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ లింగాల సారంగం, వార్డ్ సభ్యులు గుర్రం రవి, టేకుల స్వామి, కన్నం శ్రీలత, కార్యదర్శి కత్తెరపల్లి రాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కోటి నామస్మరణ రథయాత్రకు ఘన స్వాగతం

భక్తిశ్రద్ధలతో సాగిన పాదయాత్ర



ఖానాపూర్ నవంబర్ 24 (జనం సాక్షి) భక్తులందరినీ శ్రీ అయ్యప్ప స్వామి కోటి నామార్చన మహా యజ్ఞంలో భాగస్వాములను చేయడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక రథయాత్రకు పట్టణంలో ఘన స్వాగతం లభించింది. దక్షిణామ్నాయ శృంగేరి శారదా పీఠం జగద్గురు శ్రీ విధుశేఖర భారతి మహాస్వామీజీ వారి ఆధ్వర్యంలో, హైదరాబాద్ కాలడి ఆది శంకర మఠం ప్రతినిధి ఉన్నికృష్ణన్ నంబూద్రి పర్యవేక్షణలో ఈ రథయాత్ర అత్యంత వైభవంగా కొనసాగుతోంది. నవంబర్ 21 నుండి డిసెంబర్ 12 వరకు జరగనున్న ఈ కోటి నామస్మరణ సంకల్ప యాత్రలో భాగంగా మంగళవారం పట్టణానికి విచ్చేసిన రథానికి స్థానిక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం నుండి ప్రారంభమైన ఈ యాత్ర, పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు సాగింది. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, భక్తుల నామస్మరణల మధ్య పాదయాత్రగా వెళ్లి రథయాత్రకు భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. సనాతన ధర్మ ప్రచారంతో పాటు ప్రతి ఇంటిలో భగవన్నామ స్మరణను పెంపొందించేందుకు ఈ యాత్ర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హైదరాబాద్ నగరంలోని పటాన్చెరు సీఎంఆర్ కన్వెన్షన్ గ్రౌండ్ లో డిసెంబర్ 12 నిర్వహించనున్న శ్రీ అయ్యప్ప స్వామి కోటి నామార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

హేమాచలుడికి ఇత్తడి హుండీ వితరణ



మంగపేట, నవంబర్ 24 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి వారి ఆలయంలో మంగళవారం భక్తులు విలువైన ఇత్తడి హుండీని సమర్పించారు. మంగపేటకు చెందిన కృష్ణమూర్తి రాజు – రమాదేవి దంపతులు స్వామి వారికి 90 వేల రూపాయలు విలువ కలిగిన ఇత్తడి హుండీని సమర్పించారు. అలాగే మల్లూరు గ్రామానికి చెందిన గోళ్ళమూడి చంద్రశేఖరావు – హరిష దంపతులు స్వామి వారికి 10 వేల రూపాయలు విలువ కలిగిన 2 ఇత్తడి కాగడాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కారంపూడి పవనకుమరాచార్యులు, ఆలయ సిబ్బంది శేషు, నవీన్ పాల్గొన్నారు.

గోదావరి నదిలో మునిగి బాలుని మృతి



కాళేశ్వరం , నవంబర్ 26 , (జనం సాక్షి) జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా విషాదం చోటుచేసుకుంది. కాళేశ్వరం త్రివేణి సంగమ గోదావరి నదిలో పుణ్య స్నానానికి వచ్చి బాలుడు మృతి చెందాడు. ఛత్తీస్గఢ్ బీజాపూర్‌కు చెందిన 14 సంవత్సరాల రౌనక్ సాహూ 8 మంది కుటుంబ సభ్యులతో కలిసి కార్తీక స్నానానికి కాళేశ్వరం వచ్చాడు. పడవలో త్రివేణి సంగమం వద్దకు ప్రయాణించి సిరంచ ఒడ్డు వైపు స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు ప్రవాహంలో పడి మృతి చెందాడు. దీంతో త్రివేణి సంగమంలో విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానికుల సమాచారంతో కాళేశ్వరం ఎస్ ఐ సురేష్ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని స్థానిక జాలరుల సహాయంతో మృతదేహాన్ని వెలికితీశారు. శవ పరీక్షల నిమిత్తం మహదేవపుర్ సామాజిక ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సర్వే నం. 691 ప్రభుత్వ భూమి సర్వే ప్రారంభం

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పూర్తిస్థాయి సర్వే



సారంగాపూర్, నవంబర్ 24(జనం సాక్షి) నిర్మల్ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు సారంగాపూర్ మండలం, సారంగాపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 691 ప్రభుత్వ భూమి సర్వేను రెవెన్యూ అధికారులు సోమవారం ప్రారంభించారు. ఈ సర్వేలో ప్రభుత్వ భూమి మొత్తం విస్తీర్ణాన్ని రికార్డుల ప్రకారం కొలిచి హద్దులు గుర్తిస్తారు. భూమిలో ఉన్న ఆక్రమణలు, ఇళ్లు, ఇతర నిర్మాణాలు అన్నింటినీ నమోదు చేస్తారు. ఆక్రమణదారుల వివరాలు, ఒక్కొక్కరి ఆధీనంలో ఉన్న విస్తీర్ణాన్ని కూడా సేకరిస్తారు. రెవెన్యూ రికార్డులకు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితికి మధ్య తేడాలను గుర్తిస్తారు. సర్వే పూర్తయిన వెంటనే పూర్తిస్థాయి నివేదికను జిల్లా కలెక్టర్ గారికి సమర్పిస్తామని తహసీల్దార్ తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణే లక్ష్యంగా ఈ సర్వే చేపట్టామని, ప్రభుత్వ భూముల ఆక్రమణలను ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ (సారంగాపూర్) విజయ్ కాంత్ రావ్ , మండల సర్వేయర్ యోహాన్, గ్రామ పాలన అధికారి, సారంగాపూర్ వరలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మారుమ్రోగిన శివాలయాలు



మంగపేట, నవంబర్ 24 (జనంసాక్షి): కార్తీక పౌర్ణమి వేడుకను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా మంగళవారం అన్ని శివాలయాల్లో నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ ఉమాచంద్రశేఖర స్వామి ఆలయం, మల్లూరులోని శ్రీ శంభులింగేశ్వర స్వామి ఆలయం, రాజుపేటలోని శ్రీ కొండలింగేశ్వరస్వామి ఆలయం, వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీనర్సాపురంలోని నాగులమ్మ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శివనామస్మరణ చేస్తూ 365 వత్తులను భక్తులు వెలిగించారు. నాగుల చవితి రోజు పుట్టలో పాలు పోయని భక్తులు బుధవారం పుట్ట వద్ద ప్రత్యేక పూజలు చేసి పుట్టలో పాలు పోశారు.

శివ నామ స్మరణతో మార్మోగిన త్రివేణి సంగమం



కాళేశ్వరం , నవంబర్ 24 , (జనం సాక్షి). పవిత్ర కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని తెలంగాణ వ్యాప్తంగా శైవ క్షేత్రాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. తెల్లవారుజాము నుంచే భక్తుల రద్దీతో ఆలయాలన్నీ శివ నామ స్మరణలతో మార్మోగుతున్నాయి. పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాల్లో రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు త్రివేణి సంగమం వద్ద గోదావరిలో పుణ్యస్నానాలు చేసి శ్రీ ఆదిముక్తీశ్వర స్వామివారిని దర్శించుకుని బాలాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఉదయం నాలుగు గంటల నుండి గోదావరి తీరంలో భక్తులు నదీమ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి దీపాలు వదిలారు. అనంతరం ఆలయానికి చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఒకవైపు మంగళవారం కావడంతో కుజదోష, సర్పదోష పూజలకు కూడా భక్తులు అధికంగా తరలివచ్చారు. బాలాలయంలో ఉత్సవ మూర్తులను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉసిరిక చెట్టు వద్ద మహిళలు, దంపతులు దీపాలు వెలిగించి కార్తీక పూజలు చేశారు. భక్తుల రాకతో క్షేత్రం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఆలయ పరిసరాల్లో భక్తుల రద్దీ కొనసాగడంతో దర్శన ఏర్పాట్లు క్రమబద్ధంగా కొనసాగాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. పుణ్య స్నానాల అనంతరం దీపదానానికి భక్తులు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. కార్తీక మాసం చివరి పర్వదినాల్లో ఒకటైన పౌర్ణమి కావడంతో కాళేశ్వర క్షేత్రానికి భక్తుల ప్రవాహం పెరిగింది.ఆలయ అధికారులు, సిబ్బంది భక్తుల దర్శనానికి అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. భక్తుల రద్దీ కారణంగా సాధారణ ఘాటు వద్ద భక్తులు తరలివచ్చిన వాహనాలతో కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో స్థానిక పోలీసులు రంగంలోకి దిగి వాహనాలను క్రమ బద్ధీకరించారు. పుష్కర ఘాట్ వద్ద భక్తులు పుణ్య నదీ స్నానాలకు తరలి రావడంతో అంత్య పుష్కరాల తర్వాత సరస్వతి ఘాట్ వద్ద భక్తుల సందడి కనిపించింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా సాయంత్రం వేళ అది ముక్తేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. సాయంకాలం దేవస్థానము ఆధ్వర్యంలో భక్తులు త్రివేణి సంగమం వద్ద గోదావరి నదిలో దీపాలు వదిలిన అనంతరం సరస్వతీ ఘాటు వద్ద జరిగిన గోదావరి హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలాలయం వద్ద రాత్రి జరిగిన ఆకాశదీపం, జ్వాలాతోరణం, దీపోత్సవం వంటి కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్తీక శుద్ధ పౌర్ణమి నాటి రాత్రి శివాలయములలో ఎండు గడ్డితో చేసిన తోరణమును రెండు కర్ర స్తంభముల మధ్య కట్టి దానికి అగ్నిని ముట్టించి ఆ తోరణము జ్వాలగా వెలుగుతుంటే ఆ జ్వాల క్రింది నుంచి శివ, పార్వతుల పల్లకీని మూడు సార్లు మోసుకొని వెడతారు. జ్వాల వలె వెలిగే ఈ తోరణాన్ని జ్వాలా తోరణం అంటారు. జ్వాలాతోరణాన్ని యమద్వారం గా భావిస్తారు. ఇక్కడ సాక్షాత్తు యమధర్మరాజు ఉండటం వల్ల కార్తీక పౌర్ణమి నాడు ఈ అగ్ని తోరణం కింది నుండి మూడుసార్లు దాటితే నరకబాధలు, అపమృత్యు దోషాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ జ్వాల తోరణం కార్యక్రమంలో ఆలయ ఈవో మహేష్ , ధర్మకర్తలు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ

కాటారం గురుకుల విద్యార్థులకు రూ.35 వేల క్రీడా సామాగ్రి పంపిణీ



కాటారం నవంబర్ 24(జనం సాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల కళాశాలను ఆకస్మికంగా సందర్శించి, విద్యార్థుల సమస్యలు, మౌలిక వసతులను పరిశీలించారు. ఈ నేపథ్యంలో అక్కడి విద్యార్థులు క్రీడలు ఆడుకోడానికి సామాగ్రి లేవని విన్నవించుకోగా మంగళవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఈరోజు విద్యార్థులకు దాదాపు రూ.35 వేల విలువైన క్రీడా సామాగ్రిని అందజేసి తన మాట నిలబెట్టుకున్నారు. పాఠశాల, హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఆకస్మిక తనిఖీ చేపట్టిన ఎంపీ, తరగతి గదులు, హాస్టల్ వసతుల కొరతపై స్పందించారు. హాస్టళ్ల సమస్యలపై జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు ఎంపీ వంశీకృష్ణ దాదాపు రూ.35 వేల విలువైన క్రీడా సామాగ్రిని అందజేశారు. ఇందులో వాలీబాల్ నెట్, వాలీబాల్స్, క్యారమ్ బోర్డులు, చెస్ బోర్డులు, క్రికెట్ కిట్ ఉన్నాయి. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించేలా వారికి అవసరమైన ప్రోత్సాహం, సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తానని ఎంపీ తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లలో రైతులకు తప్పని కష్టాలు!

అవగాహన కల్పించని ఐకేపీ, సొసైటీ సిబ్బంది.. బ్రోకర్లను ఆశ్రయిస్తున్న అన్నదాతలు

వడ్లు పండించడం ఒక ఎత్తయితే.. అమ్ముకోవడం మరో ఎత్తుగా మారింది

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండ్యాల తిరుపతి



ఎల్కతుర్తి **నవంబర్ 24** జనం సాక్షి రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తిస్థాయిలో ప్రయోజనం చేకూర్చడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎల్కతుర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఐకేపీ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ, కొనుగోలు ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండ్యాల తిరుపతి పేర్కొన్నారు. రైతులు నెలల తరబడి కష్టపడి పంటలు సాగు చేసి, చేతికి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తున్నప్పటికీ, సకాలంలో కొనుగోళ్లు జరగకపోవడం, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలించడంలో జాప్యం చోటుచేసుకోవడం అన్నదాతలకు భారంగా మారుతోందని ఆయన అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వ ఉండటంతో రైతులు రోజుల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ధాన్యం రవాణా వాహనాలకు జీపీఎస్ విధానం అమలు చేస్తున్నప్పటికీ, ఆ విధానంపై రైతులకు ముందస్తు అవగాహన కల్పించడంలో సంబంధిత సిబ్బంది విఫలమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జీపీఎస్ విధానం రైతులకు ఇబ్బందులు కలిగించకుండా, ధాన్యం రవాణాలో పారదర్శకత కోసం తీసుకొచ్చినప్పటికీ, దాని అమలు తీరుపై స్పష్టత లేకపోవడంతో కొందరు రైతులు అయోమయానికి గురవుతున్నారని తెలిపారు.

అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల పరిశీలన

ఖాతాదారుల గుర్తింపునకు ప్రత్యేక డ్రైవ్ డిసెంబర్ 3, 4 తేదీలలో చెన్నారావుపేట ఖాతాదారుల వెరిఫికేషన్

బాండ్లు, నగదు రశీదులు, ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలి చెన్నారావుపేట ఎస్సై పొన్నాల గోవర్ధన్



చెన్నారావుపేట, నవంబర్ 24(జనం సాక్షి): అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసేందుకు బాండ్ల పరిశీలన ప్రక్రియ కార్యక్రమాన్ని చేపట్టిందని చెన్నారావుపేట ఎస్సై పొన్నాల గోవర్ధన్ మంగళవారం తెలిపారు. ఈనెల 25న బుధవారం నుండి 2027 ఏప్రిల్ 12 వరకు బాండ్ల పరిశీలన కార్యక్రమం వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత ఆధ్వర్యంలో కొనసాగుతుందన్నారు. వరంగల్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని రాణి రుద్రమదేవి హాల్ లో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరిశీలన కార్యక్రమం కొనసాగుతుందని అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. చెన్నారావుపేట మండలానికి సంబంధించిన బాధితులకు డిసెంబర్ 3, 4 తేదీలను కేటాయించారని బాధితులు ఎవరైనా ఉంటే తమ ఒరిజినల్ అగ్రిగోల్డ్ బాండ్లు, ఆధార్ కార్డు, పాన్ కార్డు, నగదు చెల్లింపు రశీదులు, బ్యాంకు ఖాతా వివరాలు, ఇతర ఆధారాలు ఉంటే అన్ని ఒరిజినల్ పత్రాలను వెంట తీసుకువెళ్లాలని సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే ఇన్స్పెక్టర్ హరికృష్ణ (8712685137) సెల్ ఫోన్ ద్వారా సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. చెన్నారావుపేట మండలానికి సంబంధించిన అగ్రిగోల్డ్ బాధితులు ఎవరైనా ఉంటే నిర్ణీత సమయానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కాలుతున్న చెట్టును కాపాడిన హెడ్ కానిస్టేబుల్ సుధాకర్

డ్యూటీ ముగించుకుని వెళ్తుండగా అప్రమత్తమైన పోలీస్ - సర్పంచ్ సాయంతో మంటలు ఆర్పివేత - ప్రజల ప్రశంసలు



మొగుళ్లపల్లి (జనం సాక్షి నవంబర్ 24):-విధి నిర్వహణలోనే కాదు, విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో కూడా ప్రజలకు, ప్రకృతికి సేవ చేయడంలో ముందుండే పోలీస్ అంటే ఇలా ఉండాలని నిరూపించారు మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సుధాకర్. మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సుధాకర్, తన విధులు ముగించుకుని ఇంటికి వెళుతున్నారు. ఈ క్రమంలో పాత ఇ స్సీపేట గ్రామ సమీపంలో రోడ్డు ప్రక్కన నీడనిచ్చే పెద్ద చెట్టు నిప్పు అంటుకుని కాలుతూ కనిపించింది. రోడ్డు మార్గాన వెళుతున్న సుధాకర్ దానిని గమనించి, అలాగే వెళ్లిపోకుండా అక్కడే ఆగిపోయారు. వెంటనే ఆ గ్రామానికి చెందిన సర్పంచ్ గట్టయ్యకు సమాచారం ఇచ్చారు. సర్పంచ్ గట్టయ్య అక్కడికి చేరుకోగానే, ఇద్దరూ కలిసి చెట్టు కాలుతున్న మంటలను ఆర్పివేశారు. ఆ సమయంలో గ్రామస్తులు కూడా అక్కడికి చేరుకుని సాయం చేశారు. సకాలంలో సుధాకర్ స్పందించడం వల్ల చెట్టు పూర్తిగా కాలిపోకుండా కాపాడగలిగారు. లేకపోతే ఏళ్ల తరబడి ప్రజలకు నీడనిచ్చిన ఆ పెద్ద చెట్టు పూర్తిగా బూడిద అయ్యేదని గ్రామస్తులు చెబుతున్నారు. పోలీస్ అంటే కేవలం నేరాలు, కేసులు మాత్రమే కాదు, ప్రకృతిని, ప్రజల ఆస్తిని కాపాడటం కూడా బాధ్యతే అని సుధాకర్ చేసిన ఈ పని మరోసారి నిరూపించిందని గ్రామస్తులు అంటున్నారు. విధులు ముగిశాయని వెళ్లిపోకుండా, రోడ్డు పక్కన కాలుతున్న చెట్టును చూసి ఆగి, సర్పంచ్ కు సమాచారం ఇచ్చి, మంటలు ఆర్పే వరకు అక్కడే ఉండటం నిజంగా అభినందనీయమని ప్రజలు కొనియాడుతున్నారు. చెట్టును కాపాడిన హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ ను, సర్పంచ్ గట్టయ్యను గ్రామస్తులు, ప్రయాణికులు ఎంతగానో మెచ్చుకున్నారు. చెట్టును కాపాడటం అంటే ప్రాణాన్ని కాపాడటమేనని, ఇలాంటి పోలీసులు ఉండటం గ్రామానికి గర్వకారణమని గ్రామస్తులు అంటున్నారు.

రాసిమెట్ట విద్యార్థులతో కలిసి నృత్యం చేసిన విదేశీయులు

ఆశ్రమ పాఠశాలలో సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తాం



జైనూర్, నవంబర్ 24(జనం సాక్షి) మండలం రాసిమెట్ట ఆశ్రమ పాఠశాల బాలికలలో చేతన్ గుడ్ టెక్స్ టైల్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జర్మనీ దేశస్థులుమిస్టర్ రైఫ్ హెల్మాన్ డీ ఆర్.నోరెబెర్ట్, తబకేన్ డోరోతీ ఆగ్నేష్ జోసెఫ్ వాచ్ ఆమో జీన్స్ క్రోమ్మింగా మిస్టర్ శ్రీరంగా రాజన్ సందర్శించారు వారికి పాఠశాలలో విద్యార్థులు ఘన స్వాగతం పలికారు అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పాఠశాల సమస్యలు మౌలిక సదుపాయాల కొరకు నిధులు అందిస్తాం అని అన్నారు విద్యార్థులు మంచి విద్య అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలి అని అన్నారు సరమేడి దుంది రావు మాట్లాడుతూ మా పాఠశాలకు విదేశీయులు రావడం అభినందనీయం మా ఏజెన్సీ ప్రాంతంలో అన్ని పాఠశాలకు మంచిసదుపాయలు కల్పించి ఆదుకోవాలని కోరారు. పాఠశలలో విద్యార్థులు సాంస్కృతి సంప్రదాయ నృత్యాలతో అందరికీ తిలకించారు విద్యార్థులతో పాటు విదేశీయులు కూడా నృత్యం చేశారు మీ సంప్రదాయ నృత్యం చేయడం మాకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. వారితో సంస్థ యొక్క సభ్యులు తిరుపతి హెచ్ఏం అనిత సీఐ రమేష్ డాక్టర్ అశోక్ సార్ మెడి దుందే రావు సర్పంచ్ ఉయిక చందు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ భారీ ఎత్తున తరలిరావాలి

డబోలి రాయి సెంటర్ సార్ మెడి కుంరా దుందే రావు



జైనూర్, నవంబర్ 24(జనం సాక్షి) మండలం భుసిమెట్ట గ్రామంలో రాయి సెంటర్ పరిధి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు అనంతరం కుంరా దుందే రావు మాట్లాడుతూ జైనూర్ సిర్పూర్ యూ లింగపూర్ మూడు మండల ప్రజలు భారీగా హైదరాబాద్ తరలి రావాలి పిలుపునిచ్చారు. ఆదివాసీల రాజ్యాంగబద్ధమైన హక్కులు, అస్తిత్వం మరియు రిజర్వేషన్ల పరిరక్షణే ధ్యేయంగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) ఆధ్వర్యంలో డిసెంబర్ 9న నిర్వహించనున్న 'చలో హైదరాబాద్' మహాసభను విజయవంతం చేయాలని ఆదివాసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కులైన నీరు, అడవి, భూమి (జల్-జంగల్-జమీన్) తో పాటు విద్య, వైద్యం, ఉద్యోగ రంగాల్లో జరుగుతున్న అన్యాయాలను ఎదిరించడానికి ప్రతి ఆదివాసీ గూడెం నుండి యువతీ యువకులు, మేధావులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. లక్షలాదిగా విల్లంబులతో హైదరాబాద్‌కు తరలివచ్చి ఆదివాసీల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డబోలి రాయి సెంటర్ సరమేడి కుంరా దుందే రావు డబోలి మాజీ సర్పంచి ఆదివాసీ నాయకులు నగోరావు మారు అర్జున్ జ్యోతిరం మక్కు తదితరులు పాల్గొన్నారు.

రామప్పలో జర్మనీ దేశస్తులు సందడి



వెంకటాపూర్, నవంబర్ 24(జనం సాక్షి):- వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని మంగళవారం జర్మనీ దేశానికి చెందిన సుసాన్ సియో, మెల్చియర్స్ కాథరినా సందర్శించారు. ఈ సందర్భంగా వారు ముందుగా రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ స్వామివారి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి ఆలయ చరిత్ర, శిల్పకళా నైపుణ్యం గురించి వివరించారు.ఆలయ శిల్పకళను చూసి వారు అబ్బురపడ్డారు. అద్భుత శిల్పకళా సంపదను తమ కెమెరాల్లో బంధించుకుంటూ వారు ఆలయం లో సందడి చేశారు. తదనంతరం వారు రామప్ప సరస్సును సందర్శించి బోడి షికారు చేస్తూ పకృతి అందాలను ఆస్వాదించారు.వారి వెంట ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలీసులు బద్రు, అరుణ్, శ్రీకాంత్, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కొట్ల బి పిఎసిఎస్ చైర్మన్ ఐర నారాయణరెడ్డి



సారంగాపూర్, నవంబర్ 24 (జనం సాక్షి) నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం మంగళవారం ప్రారంభమైంది. డీసీఎంఎస్, ఎఫ్ ఎస్ సి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకోవచ్చనీ కొట్ల బి పిఎసిఎస్ చైర్మన్ ఐరా నారాయణరెడ్డి తెలిపారు. నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో మంగళవారం సన్న రకం, దొడ్డు రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీఎంఎస్, ఎఫ్ ఎస్ సి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకోవచ్చని, దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో, సొసైటీ సీఈవో మల్లేష్, సారంగాపూర్ గ్రామ సర్పంచ్ కోనేరు భూమన్న, కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మాధవరావు, బుల్లోజి నరసయ్య తదితరులు, గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ శ్రీ జ్ఞాన శంకరుల వార్షికోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర

ఆధ్యాత్మిక కార్యక్రమాలతోనే సమాజంలో భక్తిభావం పెంపొందుతుంది

ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్ష



చిట్యాల, నవంబర్ 24(జనం సాక్షి): మండలంలోని నైన్ పాక గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ జ్ఞాన శంకరుల చతుర్దశ (14వ) వార్షికోత్సవ వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని, సనాతన సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నక్క భాస్కర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్, మాజీ జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు కామిడి రత్నాకర్ రెడ్డి, చిలుకల రాయకోమురు, సర్పంచులు కొడారి అశోక్, కర్రు లక్ష్మీ ప్రతాప్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టేకుమట్ల బీజేవైఎం మండల అధ్యక్షులుగా చిట్యాల విజయ్ కుమార్



టేకుమట్ల నవంబర్ 24 జనంసాక్షి జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన చిట్యాల విజయ్ కుమార్‌ను బీజేవైఎం మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఉడుత నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఉడుత నాగరాజు విడుదల చేసిన ఓ ప్రకటనలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిదర్ రెడ్డి ఆదేశానుసారం మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన చిట్యాల విజయ్ కుమార్‌ను భారతీయ యువ మోర్చా టేకుమట్ల మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఉడుత నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా బీజేవైఎం నూతన మండల అధ్యక్షులుగా ఎన్నికైన చిట్యాల విజయ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను బీజేవైఎం టేకుమట్ల మండల అధ్యక్షులుగా నియమించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దేశెట్టి గోపాల్, బిజెపి సీనియర్ నాయకులు కూర సురేందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల కుమార్, బిజేపీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు మండల నాయకులు బిజెపి సీనియర్ నాయకులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి, బిజెపి పార్టీ పిలుపుమేరకు ఎల్లవేళలా కృషి చేస్తానని బీజేవైఎం నూతన మండల అధ్యక్షులు చిట్యాల విజయ్ కుమార్ తెలిపారు.

గోవింద నామస్మరణలతో మారుమోగిన బుగులోని జాతర

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఏనుగు వాహనాలు శివ తత్వం,వైష్ణవ తత్వం ఒకే చోట కలిసి వెలిసిన చోటు వేంకటేశ్వరుని దర్శించుకున్న ఎమ్మెల్యే గండ్ర,ఎస్పీ సంకీర్త్,







రేగొండ,నవంబర్ 24 (జనం సాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ చివరిలోని బుగులోని గుట్టలు మంగళవారం గోవింద నామ స్మరణలతో మార్మోగాయి.గుట్టపై నారాయణుడు..గుట్ట కింద శివుడు లింగరూపుడై ఒకే ప్రాంగణంలో కొలువై కార్తీక పౌర్ణమి రోజున భక్తులకు కొంగుబంగారంగా నిలిచారు.

ప్రత్యేక ఆకర్షణగా ప్రభ బండ్లు:

కోరిన కోర్కెలు తీర్చి పైరు పంట చల్లగా కాపాడు స్వామి అని తిరుమలగిరి,జగ్గయ్యపేట, గోరి కొత్తపల్లి,రేగొండ గ్రామాల నుండి రైతులు ప్రభ బండ్లు(ఏనుగు జవాహనాలు) కట్టి ఊరేగింపుగా డప్పు సప్పుళ్లతో జాతర ప్రాంగణంలో తిప్పుతూ స్వామి వారికి మొక్కు సమర్పించుకుంటారు.దీంతో జాతర రెండవ రోజైన మంగళవారం ప్రభ బండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

స్వామివారిని దర్శించుకున్న ప్రముకులు

బుగులోని వేంకటేశ్వర స్వామిని మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి,జిల్లా ఎస్పీ సంకీర్త్ దర్శించుకున్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు కురవక పంటలు అంతంత మాత్రంగా ఉన్నాయని..రైతుల పాడి,పంటలు చల్లగా ఉండేలా చూడాలని ఎమ్మెల్యే కోరుకున్నట్లు తెలిపారు.

నిత్యం సీసీ కెమెరాల పర్యవేక్షణ:

జాతర ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిత్యం సీసీ కెమెరాల పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్,చైర్మన్ గంగుల రమణారెడ్డి తెలిపారు. భక్తులు సమన్వయం పాటించి క్యూ పద్ధతిలో స్వామివారిని దర్శించుకోవాలని వారు ఆకాంక్షించారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత భీమా భరోసా



రాష్ట్ర కార్మిక మంత్రి గడ్డం వివేకానంద

మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 24, జనం సాక్షి రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకాన్ని ప్రారంభించిందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండలం గంగారం గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం నమోదు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అజ్మత్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ తివారి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ పేదల సంక్షేమం కోసం గరీబీ హటావో నినాదంతో ఇందిరమ్మ ఇండ్లు, అసైన్డ్ భూముల పంపిణీ వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, గతంలో రైతులకు మాత్రమే పరిమితమైన రైతు భీమా పథకాన్ని మరింత విస్తరించి, రాష్ట్రంలో కోటి మందికి పైగా ప్రజలకు జీవిత భీమా భద్రత కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. గంగారం గ్రామంలో సుమారు 450 కుటుంబాలకు ఈ పథకం ద్వారా భీమా భద్రత కల్పించడం జరుగుతుందని, కుటుంబంలో సంపాదించే వ్యక్తికి అనుకోని ప్రమాదం సంభవించి మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా 5 లక్షల రూపాయల భీమా పరిహారం అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గత 10 సంవత్సరాల తర్వాత గంగారం గ్రామానికి మొదటి విడతలో 28 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 25 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. గ్రామంలో ఇంకా 35 ఇండ్లు అవసరమని అధికారులు గుర్తించారని, అందులో 20 ఇండ్లను తక్షణమే మంజూరు చేయిస్తామని, మిగిలిన 15 ఇండ్లను 3, 4 నెలలలో సమీక్షించి మంజూరు చేయిస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని సోమనపల్లి ప్రాంతంలో సుమారు 200 కోట్ల రూపాయలతో 2 వేల 500 మంది విద్యార్థులకు వసతి సౌకర్యంతో కూడిన పాఠశాల నిర్మాణం చేపడుతున్నామని, చెన్నూర్ లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తయిందని, త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రికి 20 మంది వైద్యులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గంగారం గ్రామంలో అభివృద్ధి పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం నమోదు ప్రక్రియ జిల్లాలో కొనసాగుతుందని, రేషన్ కార్డులో నమోదై ఉన్న 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన కుటుంబ సభ్యులలో కుటుంబానికి ఒక సంపాదించే వ్యక్తిని భీమా కోసం ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. ఎంపిక చేసిన భీమా పొందే వ్యక్తికి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగి మరణిస్తే, ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయల భీమా పరిహారం అందుతుందని తెలిపారు.



ఎల్ నినోతో నష్టపోయిన రైతులకు

రూ.50 వేల పరిహారం చెల్లించాలి

రైతుల రుణాలను మాఫీ చేసి ఆదుకోవాలి

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న



చెన్నారావుపేట, నవంబర్ 24 (జనం సాక్షి): ఎల్ నినో ప్రభావంతో సాగుకు దూరమైన రైతులకు ప్రభుత్వం రూ.50 వేల పరిహారం చెల్లించి రైతుల రుణాలను మాఫీ చేసి ఆదుకోవాలని అలాగే కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో ఎల్ నినో ప్రభావంతో పంటలు వెయ్యని రైతుల వ్యవసాయ భూములు, పంట వేసి ఎండిన వ్యవసాయ పంటలను ఎం సిపిఐయు చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న రైతులను ఆదుకోవాలన్నారు.ఎల్ నినో ప్రభావంతో పంటలు వేయని రైతులకి రూ.50 వేల పరిహారం చెల్లించాలని పంటలు వేసి నీరు అందగా ఎండిన పంటలకి కూడా పరిహారం చెల్లించాలని బ్యాంకులో నుంచి ప్రాథమిక సొసైటీల నుంచి తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఖాతాల్లో తక్షణమే రైతు బంధు డబ్బులను జమ చేయాలని తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు నాయకులు రాజు, రవి, ప్రవీణ్, నాగరాజు, కుమార్, కరుణాకర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న పట్నాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



బెల్లంపల్లి, నవంబర్ 24, (జనంసాక్షి) బెల్లంపల్లి మండలంలోని సోమగూడెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ సల్ల మల్లన్న స్వామి ఆలయంలో నిర్వహించిన మల్లన్న పట్నాల మహోత్సవంలో మంగళవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ సల్ల మల్లన్న స్వామి ఆశీస్సులు బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక, సంప్రదాయ వేడుకలు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కారుకూరి రామ్ చందర్, ముత్తె భూమన్న, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సోనియా గాంధీ ఆత్మకథ పుస్తకం బహుకరణ



బెల్లంపల్లి, నవంబర్ 24, (జనంసాక్షి) బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు మంచిర్యాల డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి సోనియా గాంధీ ఆత్మకథ బిలాంగింగ్ ఏ జర్నీ అఫ్ లవ్ పుస్తకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా పుస్తకంలోని అంశాలు, సోనియా గాంధీ జీవిత ప్రయాణం, వ్యక్తిగత అనుభవాలు, భారతదేశంతో ఆమెకున్న అనుబంధం, ప్రజాసేవకు సంబంధించిన విశేషాల గురించి చర్చించారు. సోనియా గాంధీ జీవిత ప్రయాణం, అనుభవాలు, కాంగ్రెస్ పార్టీకి ఆమె అందించిన నాయకత్వం గురించి ఈ పుస్తకం వివరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్కే7 భూగర్భ గనిని సందర్శించిన సివిల్ జడ్జి



శ్రీరాంపూర్(జనంసాక్షి): ఏరియా ఆర్కే 7 సింగరేణి భూగర్భ గనిని మంచిర్యాల జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, సీనియర్ సివిల్ జడ్జి నిరోష మంగళవారం సందర్శించారు. గని అధికారులతో కలిసి అండర్ గ్రౌండ్లో పని ప్రదేశాలను పరిశీలించారు.గని వివరాలు,ఉత్పత్తి,ఉద్యోగుల పని విధానం,రక్షణకు యాజమాన్యం చేపడుతున్న చర్యలను గని మేనేజర్ జడ్జికి వివరించారు.ఈ సందర్భంగా జడ్జి నిరోష మాట్లాడుతూ దేశానికి వెలుగులు పంచేందుకు చీకటిలో సింగరేణి ఉద్యోగుల కష్టాన్ని ప్రత్యక్షంగా చూడటం ఒక ప్రత్యేక అనుభూతి అన్నారు.అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో చమటోడ్చుతున్న ఉద్యోగుల భద్రతకోసం సింగరేణి యాజమాన్యం చేపడుతున్న చర్యలు అభినందనీయం అన్నారు.సింగరేణి సంస్థ భవిష్యత్తో మరింత ముందుకు సాగాలని పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ జె.తిరుపతి, డిప్యూటీ మేనేజర్ వెంకట్రామ్, సీనియర్ పీఓ సంతన్ తదితరులు పాల్గొన్నారు.

మాదారంలో ఉపాధి హామీ నీటి కుంటలను పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు



తాండూర్, నవంబర్ 24 (జనం సాక్షి) మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం మాదారం గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన నీటి కుంటలను ఎంపీడీవో శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దేశవ్యాప్తంగా నెలకొన్న 'ఎల్ నినో' ప్రభావం వల్ల రాబోయే రోజుల్లో తీవ్ర దుష్ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉన్నందున, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎల్ నినో పరిస్థితుల కారణంగా రానున్న కాలంలో భూగర్భ జలాలు గణనీయంగా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నీటి ఎద్దడిని అధిగమించేందుకు ప్రజలందరూ ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని, అదేవిధంగా విద్యుత్ వినియోగాన్ని కూడా నియంత్రించుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ పరిశీలన కార్యక్రమంలో మాదారం సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్, ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ (టీఏ) ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు అసంపల్లి శ్రీనివాస్, మెట్ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఎస్జిఎఫ్ అండర్ 14, అండర్ 17 సాఫ్టాల్ బేస్ బాల్ ఎంపిక పోటీలు



బెల్లంపల్లి, నవంబర్ 24, (జనంసాక్షి) బెల్లంపల్లి పట్టణంలోని తెలంగాణ సంక్షేమ గురుకుల సెంట్రల్ ఆఫ్ ఎక్సెన్స్‌లో మంగళవారం ప్రిన్సిపాల్ ఆకిడి విజయసాగర్ అధ్యక్షతన మంచిర్యాల జిల్లా స్థాయి అండర్ 14, అండర్ 17 సాఫ్టాల్, బేస్బాల్ పోటీలు నిర్వహించినట్లు మంచిర్యాల జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి ఎండి యాకూబ్ తెలిపారు. ఈ ఎంపిక పోటీలకు కే రామ్మోహన్ రావు అబ్జర్వర్ గా వ్యవహరించారు. ఈ ఎంపిక పోటీలకు బాల బాలికలు సుమారుగా 400 మంది పాల్గొనీ వాళ్ల ప్రతిభ చాటి జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈకార్యక్రమంలో ఎస్జీఫఎఫ్ అండర్ 19 ఉమ్మడి అదిలాబాద్ సెక్రెటరీ బి బాబు రావు, మాల గురజాల సర్పంచ్ గోమాస శ్యామల శ్రీకాంత్, వ్యాయామ ఉపాధ్యాయులు బండి రవి, చాంద్ పాషా, రాజ్ మహమ్మద్, స్వరూప, శిరీష అల్లూరి వామన్, ముత్యకుర్తి రాజశేఖర్ పాల్గొన్నారు.

గూడెం ఆలయ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

దండేపల్లి నవంబర్ 24 జనం సాక్షి కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని దండేపల్లి మండలంలోని గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానంలో మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు , ఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు శ్రీమతి కొక్కిరాల సురేఖ, వంగపల్లి పూర్ణచందర్రావు, మాదంశెట్టి సత్యనారాయణ, సువర్ణం వెంకటరమణ, బొల్లం భీమయ్య, తాండ్ర లింగయ్య, బొలిశెట్టి కిషన్,అక్కల శకుంతల, పుప్పిరెడ్డి బాపురెడ్డి, ఆకుల తిరుపతి, బొద్దున సంధ్యారాణి, గట్టు ప్రవంతి, అడ్డగురి రమేష్ గార్లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ ....నూతన కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఆలయ పవిత్రతను కాపాడుతూ, భక్తుల విశ్వాసానికి అనుగుణంగా దేవస్థానం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు..కార్తీక పౌర్ణమి పర్వదినాన నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులకు శాలువాలతో సన్మానించి, హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.శ్రీమతి శ్రీ కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు దంపతులను ఆలయ అర్చకులు ఆశీర్వదించారు.అనంతరం స్వామి



వారి దర్శనానికి వచ్చిన భక్తులకు పులిహోర నైవేద్యం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, లక్షెట్టిపేట్ మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి-నర్సయ్య, వైస్ చైర్మన్ మోత్కూరు రాజేశ్వరి- వెంకటస్వామి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు అక్కల వెంకటేశ్వర్లు, రామగిరి బానేష్, సింగిల్ విండో చైర్మన్లు నాగభూషణం, ముత్యాల శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే దేశ భవిష్యత్తు- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

బెల్లంపల్లి, నవంబర్ 24, (జనంసాక్షి) విద్యార్థులే దేశ భవిష్యత్తు అని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు.. మంగళవారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని కాళోజి శాఖ గ్రంథాలయాన్ని సందర్శించారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో ఎమ్మెల్యే నేరుగా మాట్లాడి, వారి చదువు, పరీక్షల సన్నద్ధత, ఎదుర్కొంటున్న సమస్యలు, గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న వసతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు మంచి అవకాశాలు కల్పించడం, వారికి అవసరమైన వసతులు అందించడం మన బాధ్యత అన్నారు. గ్రంథాలయాలు విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకాలుగా నిలుస్తాయన్నారు. విద్యార్థుల ప్రశాంతమైన వాతావరణంలో చదువుకునేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రంథాలయంలో తాగునీరు, విద్యుత్, లైటింగ్, ఫ్యాన్లు, కుర్చీలు, టేబుళ్లు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి



సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటానని అన్నారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించి తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. మీ విజయానికి అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న గ్రంథాలయ సేవలు, పుస్తకాలు, చదువుకునే వాతావరణం తదితర అంశాలను పరిశీలించి, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బొడ్డు గంగన్న

ఇంట్లోని సామగ్రి అగ్నికి ఆహుతి

బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకుల అందజేత



కడెం: నవంబర్ 24(జనం సాక్షి) కడెం మండలంలోని మాసాయిపేట గ్రామానికి చెందిన గ్రామస్తుడైన నాగిళ్ల రాజన్న ఇంట్లో సోమవారం రోజున ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇంట్లోని నిత్యావసర వస్తువులు, ఇతర సామగ్రి కాలిపోయి కుటుంబానికి ఆర్థిక నష్టం వాటిల్లింది.ఈ విషయం తెలుసుకున్న కడం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు గంగన్న బాధిత కుటుంబం నివాసానికి వెళ్లి వారిని పరామర్శించారు. నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులను అందజేసి తన వంతు సహాయం అందించారు.ఈ సందర్భంగా బొడ్డు గంగన్న మాట్లాడుతూ.. అగ్నిప్రమాదంలో ఇంట్లోని సామగ్రి కాలిపోవడం బాధాకరమని, బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ విషయాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారి దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం ద్వారా తగిన ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎట్టం రాజవ్వ ఎర్రన్న, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ముస్కు రాజేందర్, మైనార్టీ డిపార్ట్మెంట్ మండల అధ్యక్షులు సలీం, మండల కార్యదర్శి నరేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు నేరెల్ల రవి, అరిఫ్, వార్డు సభ్యులు, కుంటాల పెద్ద నరసయ్య, నాగిళ్ల రోజా అంజన్న, దుర్గం వినయ్, ఆశన్న, కమల, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి



బెల్లంపల్లి, నవంబర్ 24, (జనంసాక్షి) బెల్లంపల్లి నియోజకవర్గంలో మంగళవారం కార్తీక పౌర్ణమి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయాన్నే భక్తులు తులసి వనం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేశారు. దీపావళి నాడు పండగ చేసుకోలేని వారు కార్తీక పౌర్ణమి సందర్భంగా కేదారేశ్వర వ్రతం నిర్వహించుకున్నారు. బెల్లంపల్లి మండలం బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని ఆలయాల్లో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

రాజీవ్‌నగర్‌లో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' అవగాహన కార్యక్రమం



తాండూర్, నవంబర్ 24(జనం సాక్షి) అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం ప్రధాన ఉద్దేశమని జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. తాండూర్ మండలంలోని రాజీవ్‌నగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మామిడాల లలిత--రాజేశం ఆధ్వర్యంలో ఈ పథకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ, అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు ఈ బీమా పథకం ఎంతో అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. అర్హులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాపర్తి సుభాష్, పంచాయతీ కార్యదర్శి రంజిత్, వార్డు సభ్యులు తాటిపాముల రాంప్రసాద్, అయ్యిల్ల రాజ్‌కుమార్, లింగంపల్లి అభిలా, ఎల్లండి కవిత, రౌతు భారతి, నిరంజన్, కస్తూరి రమేష్‌లతో పాటు గ్రామస్తులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు





మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 24,జనంసాక్షి: కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని దండేపల్లి మండలం గూడెంగుట్టలోని శ్రీ సత్యనారాయణ స్వామిని సతీ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడంతో పాటు సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం, స్థానిక సంస్థల ఆధ్వర్యంలో పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, పార్కింగ్ తదితర ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలంకరణతో పాటు ఇతర అవసరమైన ఏర్పాట్లు చేయగా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్యూలైన్ల నిర్వహణ, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి సంవత్సరం సుమారు లక్ష మందికి పైగా భక్తులు ఈ క్షేత్రాన్ని సందర్శిస్తున్నారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. శ్రీ సత్యనారాయణ స్వామివారి ఆశీస్సులతో జిల్లా ప్రజలతో పాటు రాష్ట్ర, దేశ ప్రజలందరికీ శాంతి, సామరస్యం, సుఖసంతోషాలు, సర్వతోముఖాభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ విహార యాత్ర



ఎల్క తుర్తి నవంబర్ 24 జనం సాక్షి చైర్మన్ సుకినే సంతాజి ఆధ్వర్యంలో టూర్ ప్రోగ్రాం ఏర్పాటు చేసుకున్నారు. గుంటూరు విజయవాడ విశాఖపట్నం అరకు మార్కెట్ యార్లను సందర్శించడం జరిగిందనీ అక్కడ అనుచరిస్తున్న ప్రణాళికలను అర్థం చేసుకొని ఎల్కతుర్తి మార్కెట్ అభివృద్ధి కోసం ప్రణాళికలు రచించడం జరిగిందనీ వారు పేర్కొన్నారు.

ఎంజాయ్ టూర్లో సొసైటీ బ్యాంకు చైర్మన్ మార్కెట్ కమిటీ చైర్మన్ కమిటీ డైరెక్టర్ లా ?

వడ్ల కొనుగోలులో గ్లోబల్ ప్రొవైసింగ్ సిస్టం (జి పిఎస్) లాంటివి ప్రభుత్వం ఏర్పాటుతో రైతులకు సరికొత్త విధానంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు వారు పేర్కొన్నారు వ్యవసాయ మార్కెట్ పర్యవేక్షణ సొసైటీ అధికారుల పర్యవేక్షణ గైడెన్స్ లేక రైతులు వెయ్యుల క్వింటాల్ ధాన్యాన్ని బ్రోకర్లకు అప్పచెప్పుతూ నానా ఇబ్బందులకు గురవుతు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు రైతులు తెలిపారు విహార యాత్రలో పాల్గొన్న సొసైటీ చైర్మెన్ మార్కెట్ చైర్మన్ ఏలిగేటి ఇంద్రసేనారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ ,వైస్ చైర్మన్ బొక్కల ప్రవంతి, డైరెక్టర్లు బచ్చు బాబురావు,గొడిశాల రాజయ్య ఘనబోయిన కొమురయ్య మాలోతు జగన్ నాయక్,జోడు ముంతల వెంకటస్వామి, రామోజీ మొండయ్య,మంతుర్తి రాజయ్య, బండి సుధాకర్, హకీమ్ పాషా, దాట్ల ప్రవీణ్ మొదలగు వారు టూర్ ప్రోగ్రాంలో పాల్గొన్నారు.

ధర్మ తండాలో విద్యుత్ సమస్యకు పరిష్కారం

నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన ధర్మ తండ సర్పంచ్ బోడ రవి



చెన్నారావుపేట, నవంబర్ 24 (జనం సాక్షి): ధర్మ తండాలో నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పటుతో విద్యుత్ సమస్య పరిష్కారం అయిందని ధర్మ తండా గ్రామ సర్పంచ్ బోడ రవి అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ ప్రజల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నూతనంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు తెలిపారు. దీంతో గ్రామంలో విద్యుత్ సమస్యలు తగ్గి ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందనున్నాయన్నారు.ఈ సందర్భంగా నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం కృషి చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి, విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, శ్రీను, లైన్ ఇన్స్ పెక్టర్ వెంకన్న, బోడ రెడ్డి, శ్రీను, రిటైర్మెంట్ టీచర్ బోడ బాలు, బండి చిన్న రమేష్, బోడ రమేష్, నునావత్ పట్టాభి, బోడ పంతులు నాయక్, లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

చెన్నారావుపేట, నవంబర్ 24 (జనం సాక్షి): మంగళవారం కార్తీక పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని ఇళ్లలో తులసి మొక్కల వద్ద దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు భిక్షమయ్య శాస్త్రి, సాయి శాస్త్రి, గణేష్ శాస్త్రిలు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలు, భక్తులు సాయంత్రం వేళలో పెద్ద ఎత్తున పాల్గొని దీపాలను వెలిగించి ధ్వజస్తంభం వద్ద పూజలను నిర్వహించి మొక్కులను చెల్లించుకున్నారు. అదేవిధంగా ధ్వజస్తంభం వద్ద ఆకాశ దీపాన్ని వెలిగించారు. ఇది భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. శ్రీ సిద్దేశ్వరాలయం వద్ద భక్తులతో కార్తీక పౌర్ణమి సందడి వాతావరణం కనిపించింది.

ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ నరసింగరావు



బచ్చన్నపేట (జనం సాక్షి): కొద్ది రోజుల క్రితం మృతి చెందిన భరత్ కుటుంబాన్ని మంగళవారం బచ్చన్నపేట గ్రామ సర్పంచ్ అల్వాల నర్సింగరావు పరామర్శించారు. అనంతరం భరత్ అకాల మృతి పట్ల ప్రగాఢ సంతాపం సానుభూతి ప్రకటించారు. ఐదువేల ఆర్థిక సహాయం అందించారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు 25 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు పెండెం నగేష్, కంటెం కరుణాకర్, పోచంపల్లి నాగరాజు, కంటెం భాస్కర్ , పడిగల సాయి, దొంతుల అజయ్ తదితరులు పాల్గొన్నారు

ఉరుసులో మాజీ ఎంపీ జంగారెడ్డి 92వ జయంతి



వరంగల్ ఈస్ట్, నవంబర్ 24(జనం సాక్షి) వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 40 డివిజన్ ఉరుసు బొడ్రాయి మాచర్ల నారాయణ స్మారక గ్రంథాలయంలో మాజీ ఎంపీ చందుపట్ల జంగా రెడ్డి 92 జన్మ జయంతి మహోత్సవ వేడుకలు పుచ్చకాయ ప్రకృతి హెర్బల్ కేక్ కోసి ఘనంగా వేడుకలు బీజేపీ సీనియర్ నాయకులు మాచర్ల చిన్నా రావు ఆధ్వర్యం జరిగింది. సీనియర్ నాయకులు కొల్లూరి యోగ నంద్ బీజేపీ రాష్ట్ర నాయకులు రాష్ట్ర సాంస్కృతిక విభాగం కన్వీనర్ వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానికులకు అరటి పండ్లు, సంత్రా లు, జిలేబి మిఠాయిలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమం లో మాచర్ల దీన దయాళ్, మేకల లింగమూర్తి, రాము రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్, ఎలాగందుల సుధాకర్, రంగు నారాయణ, దూడం వీరమ్మ మాటే టీ శివ, నాగ పూరి రితేష్ , పాల్గొన్నారు.

సత్యనారాయణ స్వామి సన్నిధిలో
కార్తీక పౌర్ణమి సామూహిక వ్రతాలు



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 24 జనం సాక్షి మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పవిత్ర గోదావరి నది తీరంలోని గౌతమేశ్వర రమా సహిత సత్యనారాయణ స్వామి సన్నిధిలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని మంగళవారం మంచిర్యాల వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి నెల పౌర్ణమి రోజున ఈ ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నారు. కాగా 48వ మాసం సామూహిక సత్యనారాయణ స్వామి రథాలలో 48 జంటలు పాల్గొన్నాయి. వేద పండితులు గడియారం బాలాజీ శర్మ, నిర్వాహకులు పడకంటి శ్రీనివాస్, గోపగాని శ్రీదేవి ఆధ్వర్యంలో ఈ సామూహిక సత్యనారాయణ నిర్వహించి అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్ సిరిపురం రాజేష్, ముక్త శ్రీనివాస్, గవర్నర్ పుల్లూరి బాలమోహన్, క్యాబినెట్ సెక్రటరీ సేవా కేశెట్టి వంశీకృష్ణ, కోశాధికారి కొంకుమటి వెంకటేష్, పి ఆర్ ఓ ఉత్తూరి రమేష్, రీజియన్ చైర్మన్ సిద్ధంశెట్టి మధు శ్రీ, జోన్ చైర్మన్ పడకంటి శ్రీనివాస్, ఇరుకుల సూర్యనారాయణ, వివిధ వాసవి క్లబ్ల అధ్యక్షులు పడకంటి రజిత, రాజేంద్రప్రసాద్, వినిశెట్టి రాఘవేంద్ర, ముక్తా విశ్వాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బాలల హక్కులు, చట్టాలపై పోలీసుల అవగాహన కార్యక్రమం



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 24(జనంసాక్షి): విద్యార్థులకు బాలల హక్కులు,ముఖ్య చట్టాలపై పోలీసుల అవగాహన కార్యక్రమం. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట్ మండలం జడ్పీ హెచ్ ఎస్ హైస్కూల్‌లో, హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎస్.ఐ. బిక్కు లాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పోక్సో చట్టం, బాలల వివాహాల చట్టం, సోషల్ మీడియా ఉపయోగం వంటి అంశాల గురించి వివరించారు. పిల్లల్లో హక్కుల పట్ల అవగాహన పెంచేలా, తమను తాము రక్షించుకునే విధంగా సూచనలు ఇచ్చారు. అలాగే, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, సోషల్ మీడియాలో జాగ్రత్తలు, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫార్మ్‌లో సేఫ్టీ ఎలా పాటించాలో స్పష్టంగా చెప్పారు. ఈ అవగాహన కార్యక్రమంలో పి.సి. దినేష్, డబ్ల్యూ.పి.సి. వరలక్ష్మి, డబ్ల్యూ.పి.సి. స్వప్న పాల్గొని విద్యార్థులతో నేరుగా మాట్లాడి, ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో అవగాహన పెరిగి తమ హక్కులు, చట్టాల గురించి స్పష్టంగా తెలుసుకునే మంచి అవకాశం లభించింది. పోలీసులు మరియు పాఠశాల కలిసి చేపట్టిన ఈ కార్యక్రమం విద్యార్థుల భద్రత మరియు భవిష్యత్తు కోసం ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

తంగల్లపల్లి హనుమాన్ ఆలయంలో అన్నప్రసాద వితరణ



తాండూర్, నవంబర్ 24(జనం సాక్షి) మంచిర్యాల జిల్లా, తాండూరు మండలంలోని తంగల్లపల్లి గ్రామ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెలా పౌర్ణమి రోజున దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా నేడు నిర్వహించిన అన్నప్రసాద వితరణకు గ్రామస్థులు బియ్యాల శ్రీనివాస్ – సునంద దంపతులు దాతలుగా వ్యవహరించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం విజయవంతమైనట్లు హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

ముగిసిన జిల్లా స్థాయి సీనియర్ షూటింగ్ బాల్ సెలెక్షన్స్



స్టేషన్ ఘన్‌పూర్,నవంబర్ 24 (జనం సాక్షి) : స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని శ్రీవాణి గురుకులంలో జరిగిన జనగామ జిల్లా స్థాయి సీనియర్ షూటింగ్ బాల్ పురుషుల, మహిళల సెలక్షన్ లో పురుషులు 50 మంది, మహిళలు70 మంది పాల్గొనడం జరిగింది.ఇక్కడ సెలక్షన్ ఐన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని షూటింగ్ బాల్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంబటి కిషన్ రాజు, జీడీ రమేష్, పీడిలు యాదగిరి, చంద్రశేఖర్ రెడ్డి, సంబన్న, సుధాకర్, దిలీప్,చందర్, రాజు, అజయ్,రందీప్, కెజిబివి టీచర్ మహాలక్ష్మి, సుధారాణి, స్వప్న, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

గంజాయి రవాణా నిందితులపై కేసు నమోదు

ఆత్మకూరు సిఐ బాబులాల్



ఆత్మకూర్, నవంబర్ 24 (జనం సాక్షి): ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బాబులాల్ తెలిపిన వివరాల ప్రకారం, వరంగల్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు షేక్ సోహైల్ తండ్రి రబ్బానీ, తడగుల చరణ్ తండ్రి కుమారస్వామిలు 16.71 గ్రాముల ఎండు గంజాయిని తీసుకొని ఆత్మకూర్‌కు వస్తుండగా, ఎన్ఎస్ఆర్ హోటల్ ఎదుట ఎస్ఐ లక్ష్మీనారాయణ, సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో వారిని పట్టుకున్నారు.వారి వద్ద నుండి 16.71 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి, ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మీనారాయణ, పీసీలు శ్రీనివాస్, తిరుపతి, రమేష్, అనిల్ పాల్గొన్నారు.

నేడు మండలానికి ఐటి శాఖ మంత్రి రాక

తాసిల్దార్ కార్యాలయం, అగ్నిమాపక కేంద్రం ప్రారంభం

మహాదేవపూర్ , నవంబర్ 24 జనంసాక్షి):మహదేవపూర్ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం, నూతన అగ్నిమాపక కార్యాలయాన్ని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించనున్నారు.బుధవారం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మధ్యాహ్నం రెండు గంటలకు మహాదేవపూర్ మండల కేంద్రంలో 65 లక్షలతో నిర్మించిన తాసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన అగ్నిమాపక కార్యాలయం, ఫైర్ స్టేషన్ ను మంత్రి ప్రారంభించనున్నారు. అనంతరం నాలుగు గంటలకు సబ్ డివిజన్ పరిధిలోని మండలాలకు సంబంధించిన,2204, చేయూత పెన్షన్ లబ్ధిదారులకు,అలాగే 73 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులతోపాటు, చేయూత పింఛన్ పత్రాలను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని క్యాంప్ కార్యాలయం జారీ చేసిన ప్రకటనలో పేర్కొనడం జరిగింది

శివనామస్మరణతో మార్మోగిన రామన్నగూడెం శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం



ఏటూరునాగారం, నవంబర్ 24 (జనంసాక్షి). కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని రామన్నగూడెంలోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచే భక్తులు పవిత్ర గంగా స్నానాలు ఆచరించి, భక్తిశ్రద్ధలతో దీపారాధన చేసి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల “హర హర మహాదేవ.. శంభో శంకర” అనే నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. సాయంత్రం వేళ భక్తులు వెలిగించిన కార్తీక దీపాల కాంతులతో ఆలయ ప్రాంగణమంతా దేదీప్యమానంగా మెరిసిపోయింది. మహిళలు, చిన్నారులు, పెద్దలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంతంలో ఆధ్యాత్మిక శోభతో కూడిన పండుగ వాతావరణం నెలకొంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

చరిత్ర వీరుడు పోరాటయోధుడికి జయంతి

ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి



గోవిందరావుపేట, నవంబర్ 24 (జనం సాక్షి) : చరిత్ర పుటల్లో చెరగని ముద్ర వేసుకున్న, ఆంగ్లేయుల గుండెల్లో నిద్రబోయిన,తెలుగు నేల వీరుడు, పోరాటయోధుడు పోరాట స్ఫూర్తిని ప్రస్తావించడానికి చాలన మహా యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి వేడుకలు పసర గ్రామంలో ఘనంగా జరిగాయి. గోవిందరావుపేట మండల రెడ్డి సంక్షేమ సంఘం, గ్రామ కమిటీ పసర ఆధ్వర్యంలో నవంబర్ 24న ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.తెలుగు నేల కోసం ఆయన చేసిన త్యాగం,పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కొమురెల్లి భూమిరెడ్డి, సామ ఆయిల్ రెడ్డి, అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కట్ల జనార్దన్ రెడ్డి, కోమటిరెడ్డి సమ్మిరెడ్డి,మిరియాల యాదగిరి రెడ్డి, మూల రంగారెడ్డి, సామ బుచ్చిరెడ్డి, కల్లెం రవీందర్ రెడ్డి, తుక్కాని ఎల్లారెడ్డి, పగడాల వాసు రెడ్డి, అమృత రెడ్డి, బుచ్చిరెడ్డి, రెడ్డి కర్ణాకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, సంజీవరెడ్డి, సోమిరెడ్డి,ధర్మారెడ్డి,కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు, గ్రామ పెద్దలు,యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు

అభిషేకాల్లో పాల్గొన్న కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్



నర్సంపేట నవంబర్ 24 (జనం సాక్షి) నర్సంపేట పట్టణంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శివాంజనేయ స్వామి ఆలయం, నాగదేవత ఆలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాల్లో స్థానిక 26వ వార్డు కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పట్టణం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు భక్తులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

నేషనల్ కబడ్డీ పోటీలకు సంజనశ్రీ ఎంపిక



చిట్యాల, నవంబర్ 24(జనం సాక్షి): పంజాబ్ రాష్ట్రంలో ఈ నెల 26 నుండి 29 వరకు జరగనున్న 52వ జూనియర్ నేషనల్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలకు చిట్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల విద్యార్థిని నంగి సంజనశ్రీ ఎంపికైంది. ఈ సందర్భంగా సంజనశ్రీని ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీజ, వైస్ ప్రిన్సిపాల్ మాలతీ లత, పీడీ వెన్నెల, పీఈటీ శారద, ఉపాధ్యాయిని బృందం అభినందించి, పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

బుగులోని సన్నిధిలో అభినందనీయంగా ఉచిత వైద్య శిబిరం



రేగొండ,నవంబర్ 24(జనం సాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారులోని బుగులోని గుట్టల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర రెండో రోజు అంగరంగ వైభవంగా జరుగుతుంది. ప్రతీ ఏటా కార్తీక మాసంలో జరిగే ఈ జాతరకు వచ్చి పోయే భక్తుల సౌకర్యార్థం రేగొండ మండలం ప్రభుత్వ వైద్యులు డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు.శిబిరంలో మంగళవారం 85 మంది భక్తులకు ఆరోగ్య సేవలు అందించినట్లు ఆమె తెలిపారు. స్వామివారి దర్శనార్థం వచ్చిన వీణవంకకు చెందిన శ్రీనివాస్ గుట్ట పైన అస్వస్థతకు గురయ్యారు. తక్షణమే స్పందించిన వైద్యులు వెంటనే ప్రాథమిక చికిత్స అందించి గుట్ట పైనుండి కిందికి చేర్చి మెరుగైన వైద్యం కోసం భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించినట్లు తెలిపారు. వైద్యులు,సిబ్బంది స్పందించిన తీరు పట్ల భక్తుల నుండి అభినందనలు వెల్లువెత్తాయి.జాతరకు వచ్చే భక్తులకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ఎప్పుడూ ముందుంటామని ప్రోగ్రాం ఆఫీసర్ డా.నాగరాణి, డా.అభినయ,డా.రమ్య శ్రీ తెలిపారు.

ఘనంగా కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు



స్టేషన్ ఘన్‌పూర్,నవంబర్ 24 (జనం సాక్షి) : స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో కార్తీక పౌర్ణమి సందర్భం గా ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ప్రజలు తెల్లవారుజామునే లేచి ఉసిరికాయలు ఉసిరి ఆకులతో స్నానాలు చేసి, ఉసిరి కొమ్మను పూజా గదిలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని మర్రి చెట్టు శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి శివాలయంలో అభిషేకాలు అర్చన,365 వత్తుల దీపాలుపెట్టి శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పూజా రులు రామలింగశర్మ, ప్రవీణ్ శర్మ శ్రీనివాస్ శర్మ, స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ కమిషనర్ బండ్ల రాధాకృష్ణ,అరుణ కుమారి దంపతులు, కొలిపాక సునీత సతీష్ దంపతులు, గట్టు సుకన్య రంజిత్, గట్టు రజిత కుమారస్వామి,గణేష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలో ని తాటికొండ గ్రామంలో గల కిలాగుట్టపై ఉన్నటు వంటి దేవాలయంలో కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కిలాగుట్ట పైకి ఎక్కి అక్కడ ఉన్నటువంటి గుండాలలో స్నానాలు చేసి దేవున్ని దర్శనం చేసుకున్నారు. ఈ గుట్టపై ఏడు గుండాలు ఉండడం విశేషం, గుండాలలో స్నానం చేయడానికి ఎత్తయిన కిలా గుట్టపైకి వెళ్లి దర్శనం చేసుకుంటారు.

కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయములో సత్యనారాయణ వ్రతం



ఎల్కతుర్తి నవంబర్ 24 జనం సాక్షి ఎల్కతుర్తి దామెర చింతలపల్లి సూరారం గోపాల్పూర్ వీర నారాయణపూర్ తదితర ఆలయలలో కార్తీక పౌర్ణమి సందర్భంగా పూజారులు నందనం రవి, మణికంఠ శర్మ రాహుల్ శర్మ శ్రీనివాస్ శర్మ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఉదయం నాలుగు గంటల నుండి అర్చనలు, పంచ అమృతాలతో అభిషేకాలు, రుద్రాభిషేకాలు, అనంతరం ఆలయంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తులు సామూహికంగా నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశ దీపారాధన, అఖండ దీపారాధన మరియు జ్వాలాతోరణం అత్యంత వైభవోపేతంగా జరిగింది. అఖండ దీపారాధన దర్శించిన ప్రతి ప్రాణికి పునర్జన్మ లేకుండా పరమేశ్వరునిలో ఐక్యమైపోతారని పురాణం చెప్తుంది. జ్వాలాతోరణ దర్శనం దానికింద నుంచి దాటడం వల్ల పాపాలు, అపమృత్యు దోషాలు తొలగి ఆయురారోగ్యాలు కలుగుతాయని భక్తుల ప్రగడంగా విశ్వసిస్తారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ జనగాని ప్రవీణ్ గౌడ్, కుటుంబ సభ్యులతో పాటు. వ్యాపార వేత్తలు శ్రీనివాస్ కొమురవెల్లి వెంకటేశ్వర్లు, జయప్రసాద్, కొమురవెల్లిసతీష్, నరసింహస్వామి, దేవరాజ్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు



స్టేషన్ ఘన్‌పూర్,నవంబర్ 24 (జనం సాక్షి) : చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవాలయ ఈవో బి లక్ష్మి ప్రసన్న ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతములు అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సత్యనారాయణ స్వామి వ్రతములు అంగరంగ వైభవంగా చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ చైర్మన్ శ్రీ పొట్లపల్లి శ్రీధర్ రావు,ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారిని బి లక్ష్మీ ప్రసన్న, సీనియర్ అసిస్టెంట్ కే మోహన్, జూనియ ర్ అసిస్టెంట్ సిహెచ్ రాజేందర్ రెడ్డి, ప్రధాన అర్చకుడు బి రవీందర్ శర్మ ,అర్చకులు శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, చెరువు ఆదిత్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు,ఈ కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది.

కాంగ్రెస్ అధ్యక్షుడిగా అయూబ్ ఏడాది విజయవంతంగా పూర్తి



వరంగల్ ఈస్ట్, నవంబర్ 24(జనం సాక్షి) వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మహమ్మద్ అయూబ్ గారు బాధ్యతలు స్వీకరించి విజయవంతంగా మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు, మండల, టౌన్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కలిసి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్‌ని శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మహమ్మద్ అయూబ్ నాయకత్వంలో ఏడాది కాలంలో వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు విశేష కృషి చేశారని కొనియాడారు. జిల్లా కమిటీతో పాటు మండల, డివిజన్, టౌన్ కమిటీల ఏర్పాటు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసి, పార్టీ శ్రేణులందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగారని పేర్కొన్నారు.ఏఐసీసీ, టీపీసీసీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారంతో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేశారని ప్రశంసించారు.భవిష్యత్తులో కూడా మహమ్మద్ అయూబ్ నాయకత్వంలో వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీ శ్రేణులందరిని కలుపుకొని మరిన్ని విజయాలు సాధించాలని నాయకులు ఆకాంక్షించారు...అనంతరం వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా మూడవసారి నియమితులైన శ్రీమతి కర్నాటి పార్వతమ్మ గారిని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా అధ్యక్షుడు అయూబ్ ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు శ్రీనివాస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రవీందర్ నాయక్, మహిళా జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేష్, మైనారిటీ జిల్లా నాయకులు మహమ్మద్ కమాలుద్దీన్, ఓబీసీ సెల్ జిల్లా నాయకులు కోదాటి అనిల్, టౌన్ అధ్యక్షుడు ఈగ దామోదర్, మండల అధ్యక్షులు పోశాల వెంకన్న, రవీందర్ రెడ్డి, దాడి శివ, డివిజన్ అధ్యక్షులు జన్ను అరుణాకర్, సయ్యద్ ఇంతియాజ్, మాడుగుల రాజ్ కుమార్, కందుల అశోక్, మహమ్మద్ జానీ, పసునూరి శ్రవణ్, జన్ను వివేక్, గిన్నెరపు రాజు, జన్ను వేణు, సన్నీతో పాటు నాయకులు జాటోత్ శ్రీనివాస్, రవి, బండ్ల సురేందర్, దేవేందర్ నాయక్ కుద్దూస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియలో జాగ్రత్తలు పాటించాలి

ప్రతి కుటుంబానికి ఎంపిక చేసిన నామినీ వివరాలను పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలి: కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి, నవంబర్ 24(జనం సాక్షి): ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లబ్ధిదారుల నమోదు ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు, లబ్ధిదారుల నమోదు కేంద్రాల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియ ఈ నెల 19వ తేదీన ప్రారంభమై డిసెంబర్ 18వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రతి కుటుంబానికి బీమా పొందేందుకు ఎంపిక చేసిన వ్యక్తి వివరాలతో పాటు, వారి నామినీ పేరును తప్పనిసరిగా పథకం పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. బీమా పొందే వ్యక్తి వయస్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలని, నమోదు సమయంలో లబ్ధిదారుల ఆధార్, కుటుంబ వివరాలు, నామినీ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. నామినీలకు కేటాయించే వాటాల శాతం మొత్తం 100 శాతం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోర్టల్‌లో వివరాలు నమోదు చేసే సమయంలో ఎలాంటి తప్పులు జరగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నమోదు చేసిన వివరాలను మరోసారి పరిశీలించి ధృవీకరించాలని ఆదేశించారు. నమోదు కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, పెండింగ్ దరఖాస్తులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రయోజనం అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్, (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, జెడ్పీ సీఈవో వసంత, డీపీవో కల్పన, సీపీవో చంద్రకళ, డీఆర్డీవో నాగపద్మజ, వివిధ మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

బయో రిసోర్స్ సెంటర్లను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలి-అనుముల శ్రీనివాస్



శాయంపేట నవంబర్ 24 (జనంసాక్షి): గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు బయో రిసోర్స్ సెంటర్ల ఏర్పాటుకు ముందుకు వచ్చి, వాటి ద్వారా లభించే ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజ్వల్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం రోజున నూర్జహాన్ పల్లి గ్రామంలో ప్రజ్వల్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సీఈఓ పెద్దపెల్లి రామ్మూర్తి ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు అనుముల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అత్యంత ప్రమాదకరమైన పురుగుమందుల వినియోగం వల్ల రైతులు, వ్యవసాయ కూలీల ఆరోగ్యంతో పాటు పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని వివరించారు. రసాయన పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, సురక్షిత వ్యవసాయ పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ విధానాలను రైతులు పాటించాలని సూచించారు. అలాగే మహిళాలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో గ్రామాల్లో బయో రిసోర్స్ సెంటర్లను ఏర్పాటు చేసుకొని జీవ ఎరువులు, వర్మీ కంపోస్ట్, జీవ పురుగుమందుల తయారీ చేసుకొని తమ తమ క్షేత్రాలలో వినియోగించుకొని తదుపరి విక్రయించాలని దీనికి మహిళలు సంఘాలుగా ఏర్పడి బయో ఇన్పుట్స్ తయారీ, మార్కెటింగ్ వంటి వ్యాపార కార్యకలాపాలను చేపట్టడం ద్వారా ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆల్లె రాజీరు మాట్లాడుతూ,. మహిళలు పురుషులతో పాటు సమానంగా వ్యవసాయ రంగంలో కుటుంబ పోషణలో మహిళలు ముందున్నారు కావున వ్యవసాయ రంగంలో ఈ బయో ఇన్పుట్ సెంటర్లో తయారు చేసినటువంటి వనరులను తప్పకుండా మహిళలు సద్వినియోగం చేసుకునే విధంగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ప్రియ దర్శిని , ప్రాజెక్టు మేనేజర్ వై ఇన్నారెడ్డి ,ఎం ఐ ఎస్ ఆఫీసర్ రమేష్, పి యు మేనేజర్ గుడిమల మానస చౌదరి, క్షేత్ర సిబ్బంది గౌస్, సునీల్, తిరుపతి, భానుమతి, రాంబాబు, హిమబిందు, పరమేశ్వరి, వివిధ గ్రామాల నుండి బయోరిసోర్స్ సెంటర్ నిర్వాహకులు , నూర్జహానపల్లి బీసీఐ రైతులు, మహిళలు పాల్గొన్నారు .

చక్రవర్తి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సర్పంచ్

వ్యాసనవేణి శ్రీలేఖ సతీష్ రావును పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు సర్పంచ్‌లు



టేకుమట్ల నవంబర్ 24 జనంసాక్షి టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పెద్దంపల్లి గ్రామ సర్పంచ్ వ్యాసనవేణి శ్రీలేఖ సతీష్ రావు అపెండిసైటిస్ సమస్యకు శస్త్రచికిత్స అనంతరం చక్రవర్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో వారిని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పి, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దొంతుల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు, మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్, మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు కుర్రే మల్లయ్య యాదవ్ మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి శాస్త్రుల కిరణ్ సర్పంచులు నాంపల్లి వీరేశం, పొన్నం సాంబయ్య, అంబాల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

కాలువల సుగుణమ్మ భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన దావెరా అనిల్ కుమార్



దేవరుప్పుల నవంబర్ 24(జనం సాక్షి)దేవరుప్పుల మండలం,నీర్మాల గ్రామ నాలుగో వార్డు సభ్యుడు కాలువల నాగేష్ తల్లి కాలువల సుగుణమ్మ మరణించిగా ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దావెరా అనిల్ కుమార్.లి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఈ కష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని,కాలువల సుగుణమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండు కృష్ణ,బీసీ, కిసాన్ సెల్ అధ్యక్షులు కాడబోయిన గణేష్, గోపు సుధాకర్ రెడ్డి, నాయకులు రెడ్డి రాజుల రమేష్, కట్ట పరశు రాములు, బోనగిరి యాకస్వామి,బానోత్ మహేందర్,మేడ విద్యాసాగర్,దౌపాటి నర్సయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల యాదగిరి,తోటకూరి రమేష్,కొత్త దయాకర్ రెడ్డి, నర్సింగరావు, పాండు,నర్సిరెడ్డి,సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత అమ్మవారికి పంచామృత అభిషేకం



స్టేషన్ ఘన్‌పూర్,నవంబర్ 24 (జనం సాక్షి) : మండలంలోని తాటికొండ గ్రామంలో ఉన్నటువంటి శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో మంగళవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా దుర్గామాత అమ్మవారికి అర్చకుడు జీడికంటి వరుణాచార్యుల ఆధ్వర్యంలో దుర్గామాత అమ్మవారికి పంచా మృత అభిషేకం, జలాభిషేకం, గణపతి పూజ, నవగ్రహ పూజ, అర్చన, తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పండగ బుచ్చయ్య, పండగ రాజేశ్వర్, భక్తులు, మహిళలు, పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం



పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గంద్ర దంపతులు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): భూపాలపల్లి పట్టణంలోని మంజూరునగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. వేదమంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాలు, స్వామివారి నామస్మరణతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గంద్ర వెంకట రమణారెడ్డి, జ్యోతి దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజలందరిపై స్వామివారి కృపాకటాక్షాలు ఉండాలని భక్తులు ప్రార్థించారు. సామూహికంగా నిర్వహించిన ఈ వ్రతంలో పలువురు భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తి పారవశ్యంతో సాగిన ఈ కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది.



నిధుల వేటలో ముందంజ.. అభివృద్ధిలో దూకుడు..



ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో విద్యారంగంలోనూ పలు మార్పులకు శ్రీకారం చుట్టారు. ప్రీప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమాలతోపాటు ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టనుండడం విశేషం. భూపాలపల్లిలో టాస్క్ ఇతర నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. 36 కోర్సులతో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ అందించే ఏర్పాట్లు చేశారు. గాంధీనగర్ గుట్టపై సుమారు 40 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణానికి చర్యలు చేపట్టడంతోపాటు వచ్చే విద్యా సంవత్సరం నాటికి పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే ముందుకు సాగుతున్నారు.

సాగునీటి రంగానికి భారీ నిధులు.. ఎనిమిది మండలాలకు ప్రయోజనం..

వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉన్న నియోజకవర్గంలో సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. రామప్ప చెరువు నుంచి గణపురం చెరువులోకి నీటిని తరలించి, సుమారు రూ.40 కోట్లతో ఎనిమిది మండలాలకు సాగునీరు అందించే దిశగా పనులు చేపడుతున్నారు. గణపురం, భీమ్‌ఘన్‌పూర్ చెరువుల అభివృద్ధికి చెరువుల సిమెంట్ లైనింగ్ పనుల కోసం ఒక్కొక్క చెరువుకు రూ.30 కోట్ల చొప్పున నిధులు తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. ఈ పనులు పూర్తయితే ఆయకట్టు రైతులకు సాగునీటి ఇబ్బందులు తగ్గడంతోపాటు వ్యవసాయానికి మరింత ఊతం లభించనుంది.

రోడ్ల విస్తరణకు వందల కోట్ల నిధులు.. ట్రాఫిక్ కష్టాలకు చెక్..

నియోజకవర్గ అభివృద్ధిలో రహదారుల విస్తరణకు కీలక ప్రాధాన్యతనిస్తున్నారు. చెల్పూరు నుంచి గుడెప్పాడు వరకు సుమారు రూ.664 కోట్లతో నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి నిధులు తీసుకొచ్చేందుకు ఎమ్మెల్యే విశేష కృషి చేశారు. భూపాలపల్లి పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి గాంధీనగర్ మీదుగా బైపాస్ రోడ్డు నిర్మాణానికి సుమారు రూ.500 కోట్ల నుంచి రూ.600 కోట్ల అంచనాలతో డీపీఆర్, టెండర్ల ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నారు. మరోవైపు పట్టణ రహదారులు, జంక్షన్ల విస్తరణకు మంజూరైన రూ.70 కోట్లను సమర్థవంతంగా వినియోగించి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచిస్తున్నారు.

పట్టణాభివృద్ధికి అమృత్ నిధులు.. రూ.23 కోట్లతో పనులు..

భూపాలపల్లి పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు అమృత్ పథకం కింద మంజూరైన రూ.23 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే ఆశిస్తున్నారు. అంబేద్కర్ జంక్షన్ నుంచి సింగరేణి గ్రౌండ్, కృష్ణకాలనీ వరకు రహదారుల విస్తరణతోపాటు ఓసీ-2 వైపు వెళ్లే రహదారుల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పట్టణంలో పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీకి అనుగుణంగా రహదారులు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రోత్సాహం.. పాండవుల గుట్టకు ప్రత్యేక గుర్తింపు..

నియోజకవర్గంలో పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధిపైనా ఎమ్మెల్యే దృష్టి సారించారు. పాండవుల గుట్ట, వెంకటేశ్వర స్వామి ఆలయం, కోటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయాలను అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఉన్నారు. పాండవుల గుట్టను మరో యాదగిరిగుట్ట తరహాలో అభివృద్ధి చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి రూ.30 కోట్ల నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు ఇటీవలె తెలిపారు. కోటంచ ఆలయ అభివృద్ధికి కూడా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. గణపురం చెరువు గట్టుపై గెస్ట్‌హౌస్ నిర్మాణం చేపట్టాలని యోచిస్తున్నారు.

సంక్షేమ పథకాలతో పేదలకు అండ.. ప్రతి కుటుంబానికి భరోసా..

అభివృద్ధి పనులతోపాటు పేదల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, పాత రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్ల నమోదు, సన్నబియ్యం పంపిణీ, రైతులకు రుణమాఫీ వంటి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 26 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్లతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా కుటుంబ పెద్దను కోల్పోయిన పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ఇటీవలె ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. అర్హులైన వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులకు పింఛన్లు అందించడం జరుగుతుందని ఇంకా అర్హులు ఉంటే వారికి కూడా ఫించన్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

మిగిలిన రెండేళ్లలో మరిన్ని అభివృద్ధి పనులు..

ప్రజలు తనపై ఉంచిన నమ్మకంతో నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నానని ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణరావు పేర్కొంటున్నారు. డిసెంబర్ 7తో తన పదవీకాలంలో మూడేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో, రానున్న రెండేళ్లలో నియోజకవర్గంలో ఇంకా పరిష్కారం కాని సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు అందించేందుకు కృషి చేయడంతోపాటు, ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టడమే తన లక్ష్యమని స్పష్టం చేస్తున్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా..

భూపాలపల్లి నియోజకవర్గంలో వైద్యం, విద్య, సాగునీరు, రహదారులు, పట్టణ మౌలిక వసతులు, ఆధ్యాత్మిక పర్యాటక రంగాలకు సంబంధించిన ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడంతోపాటు పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణరావు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా వందల కోట్ల రూపాయలతో ప్రతిపాదించిన రహదారి ప్రాజెక్టులు, చెరువుల అభివృద్ధి, వైద్య సదుపాయాల విస్తరణ, విద్యారంగంలో చేపడుతున్న కార్యక్రమాలు నియోజకవర్గ భవిష్యత్తుకు కీలకంగా నిలవనున్నాయి. మంజూరైన నిధులతో పనులు పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వస్తే భూపాలపల్లి అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది.

ప్రజల భద్రతే లక్ష్యంగా గ్రామాల్లో పోలీసుల విస్తృత తనిఖీలు

వాహనాలను గుర్తించారు. అదేవిధంగా అక్రమంగా తయారు చేస్తున్న 15 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని,సుమారు 800 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు.అనంతరం గ్రామంలోని యువతకు, ప్రజలకు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చిరునవ్వుల మధ్య తొలి పుట్టినరోజు సంబరాలు

చిన్నారిని ఆశీర్వదించిన పల్లా సుందర్ రాంరెడ్డి



దేవరుప్పుల, నవంబర్ 24 (జనం సాక్షి) : దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు కారుపోతుల వెంకటేష్ కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు ఏల సుందర్, కారుపోతుల భిక్షపతి, తాటిపెల్లి మహేష్, లోడంగి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఒకే సంతకం... ఎన్నో రూపాలు..!

ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా ఒక వ్యక్తి సంతకంలో చిన్న చిన్న మార్పులు రావచ్చు కానీ, అక్షరాల ఆకారం పూర్తిగా మారిపోవడం సాధ్యం కాదని పలువురి వాదన.అసలు సంతకానికి, రికార్డుల్లో ఉన్న సంతకానికి మధ్య తేడా స్పష్టంగా కనిపిస్తోందని, పత్రాలు చూసిన వారికి అది అర్థమవుతుందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.ఇది ఎవరో కావాలనే చేసిన పనా? అనే అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. సంతకం విషయంలో ఇంత తేడా రావడం వెనుక ఏదో జరిగిందనే అనుమానం ప్రజల్లో కలుగుతుంది.

ఇష్టారాజ్యంగా నిధుల దుర్వినియోగం..?

లక్ష్మిదేవీపేట పంచాయతీకి గత 11 నెలల్లో వివిధ పథకాల కింద నిధులు వచ్చినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి పనులకు ఈ నిధులు ఖర్చు చేయాల్సి ఉంది.కానీ, గ్రామంలో జరిగిన పనులకు, కాగితాల్లో చూపిన ఖర్చులకు పొంతన లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.కొన్ని పనులు కాగితాలపైనే పూర్తయినట్లు చూపారని, మరికొన్ని పనులు అసంపూర్తిగా ఉండగానే బిల్లులు విడుదలయ్యాయని గ్రామస్థులు పేర్కొంటున్నారు. గ్రామసభలో లెక్కలు అడిగితే సరైన సమాధానం రావడం లేదని పాలకవర్గ సభ్యులు వాపోతున్నారు. మాకు తెలియకుండానే మా సంతకాలు పెడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. దీంతో పంచాయతీలో ఏం జరుగుతోందో తమకే అర్థం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సొమ్ము ప్రజలకు తెలియకుండా ఖర్చు అవుతుంటే ఎలా ఊరుకోవాలని వారు ప్రశ్నిస్తున్నారు.

కదలని అధికార యంత్రాంగం

ఈ అవకతవకలపై గ్రామస్థులు ఇప్పటికే పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. అదేవిదంగా పలు పత్రికల్లో వార్త కథనాలు వచ్చినప్పటికి అధికారులు కదలకపోవటం తో ఇప్పటివరకు ఎలాంటి విచారణ జరగలేదని, ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు చెబుతున్నారు. అధికారుల నుంచి స్పందన లేకపోవడం గ్రామస్థుల్లో మరింత అనుమానానికి దారి తీస్తోంది.సామాన్యుడు చిన్న తప్పు చేస్తే వెంటనే కేసు పెడతారని, లక్షల రూపాయల ప్రజాధనం విషయంలో ఫిర్యాదు చేసినా ఎందుకు పట్టించుకోవడం లేదని..? దీని వెనుక ఎవరి అండదండలు ఉన్నాయనేది తెలియాలని గ్రామస్తులుఅధికారులను ప్రశ్నిస్తున్నారు. అధికారుల మౌనం అవినీతికి పరోక్షంగా ప్రోత్సాహం ఇచ్చినట్లు అవుతుందని పలువురు పేర్కొంటున్నారు.

ఫోరెన్సిక్ నిపుణులకు పంపాలి

సంతకాలు ఫోర్జరీ అయ్యాయా? లేదా? అనే వివాదానికి శాస్త్రీయంగా తెరపడాలంటే ఒకే మార్గం ఉందని గ్రామస్థులు పేర్కొంటున్నారు.అనుమానాస్పద సంతకాలు ఉన్న పత్రాలన్నింటినీ వెంటనే స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ నిపుణులకు పంపాలని వారు కోరుతున్నారు. ఫోరెన్సిక్ పరీక్షలో సంతకం నకిలీదో, అసలైనదో తేలిపోతుందని, దీంతో ఎవరు తప్పు చేశారనేది స్పష్టంగా బయటకు వస్తుందని ప్రజలు పేర్కొంటున్నారు.

అంతేకాకుండా పంచాయతీ ఖాతాలను పూర్తిగా ఆడిట్ చేయాలని, గత 11 నెలలకు సంబంధించిన నిధుల వినియోగంపై సమగ్ర విచారణ జరిపించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, డీపీవో వెంటనే స్పందించి లక్ష్మిదేవీపేట గ్రామ పంచాయతీలో అనుమానాలకు తావిస్తున్న సర్పంచ్ సంతకాల విషయంపై సమగ్ర విచారణ జరిపించి నిజనిజాలను బయటపెట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రజల దాహార్తి తీర్చేందుకు ఏల సుందర్ ముందడుగు

సొంత ఖర్చులతో రెండు నూతన మోటార్లు





దేవరుప్పుల నవంబర్ 24 (జనం సాక్షి) : గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన, రక్షిత తాగునీటిని అందించడమే లక్ష్యంగా దేవరుప్పుల మండల కేంద్రంలోని మినరల్ వాటర్ ప్లాంట్ ను సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ పూర్తి నిర్వహణ బాధ్యతలు మాజీ మంత్రి ఎర్రబెల్లి ఆదేశాల మేరకు ఏల సుందర్ చేపడుతున్న విషయం విధితమే. ప్లాంట్‌లో ఇటీవల రెండు మోటార్లు మరమ్మతులకు గురికావడంతో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా తన సొంత ఖర్చులతో వెంటనే రెండు నూతన మోటార్లను కొనుగోలు చేసి బిగించారు. ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించాలనే సంకల్పంతో ప్లాంట్ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఈ సందర్భంగా ఏల సుందర్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ప్లాంట్ నిర్వహణ, యంత్రాల పర్యవేక్షణ, శుభ్రత, నీటి నాణ్యత పరీక్షలు వంటి అంశాలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. అవసరమైన చోట ఫిల్టర్ యంత్రాలను సైతం మార్చి, ఆధునిక పద్ధతుల్లో ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా వాటర్ ప్లాంట్‌ను నిరంతరం అందుబాటులో ఉంచడమే తన లక్ష్యమని ఏల సుందర్ స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు ప్రాధాన్యమిస్తూ సొంత ఖర్చులతో మోటార్లు ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైభవంగా జ్వాలా తోరణం

కాళేశ్వరం, నవంబర్ 24 (జనంసాక్షి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారి ఆలయ బాలాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంకాలం గోదావరి లో ఆలయం ఆధ్వర్యంలో గోదావరి త్రివేణి సంగమం తీరం లో గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు పవిత్ర గోదావరిలో దీపాలను వదిలారు. అనంతరం సరస్వతి ఘాట్ వద్ద హారతి కార్యక్రమం నిర్వహించారు.అక్కడి నుంచి ఆలయానికి చేరుకున్న అనంతరం జ్వాలాతోరణాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య జ్వాలాతోరణాన్ని వెలిగించారు. అనంతరం ఆలయానలో దీపలంకరణ ప్రమిదలతో అందంగా







అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, మహదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్ఐ సురేష్, ఆలయ ఈవో మహేష్, ధర్మకర్తలు సుంకరి సీతయ్య, కుంబం పద్మ, అశోక్, గందెసిరి సత్యనారాయణ, శ్రీధర్ రావు, సర్పంచ్ మోహన్ రెడ్డి, ఇతర ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పౌరాణిక నాటక ప్రదర్శన

బచ్చన్నపేట (జనం సాక్షి): జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండ నాగారం గ్రామంలోని రామలింగేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జరుగుతున్న శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ప్రతిష్ఠ కార్తీక పౌర్ణమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఘనంగా అన్నప్రసాద వితరణ నిర్వహించారు. నూకల శ్రీహోని – రమేష్ రెడ్డి వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగింది. ఉత్సవాలలో భాగంగా గత మూడు రోజులుగా పౌరాణిక పద్య నాటకాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జనగామకు చెందిన వేంకటేశ్వర కళాపరిషత్ వారిచే సురభి దర్శకత్వంలో ఈ నాటకాలు ప్రదర్శించబడ్డాయి ఈ ఉత్సవాల విజయవంతానికి ఆర్థిక సహకారం అందించిన వాస్విక్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ & ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డిలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ ఇజ్జిగిరి రాములు , ఉప సర్పంచ్ మానేపెల్లి మల్లయ్య , శ్రీ వేంకటేశ్వర కళాపరిషత్ నిర్వాహకులు మోతె సురేందర్ రెడ్డి,నూకల నర్సీరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,రాజనర్సు, డా. రాజు,జనార్ధన్,ప్రభాకర్,నరేష్ భాస్కర్, జంగిలి బిక్షపతి , సాయిబాబా,పరిశరములు, నర్సిరెడ్డి నిర్వాహకులు పెద్దలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు



బాధితునికి ఎల్ఓసీ మంజూరు

మహదేవపూర్, నవంబర్ 24 జనంసాక్షి) : మహదేపూర్ మండల కేంద్రానికి చేందినపోత గట్టయ్య, అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నందున మంత్రి శ్రీధర్ బాబును సహాయము కోరగా సీఎంఆర్ ద్వారా వారి వైద్య ఖర్చుల కోరకు బాధితునికి ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారముతో రూ.రెండు లక్షల 50 వేల ఎల్ఓసిని చెక్కును మంజూరు చేయించారు. మంత్రి సహాయకులు హైదరాబాదులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఎల్ఓసీ చెక్కును అందజేశారు.

మహా అన్నప్రసాద వితరణ



తాండూర్, నవంబర్ 24 (జనం సాక్షి) : మంచిర్యాల జిల్లా : ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో పవిత్ర కార్తీకమాసాన్ని పురస్కరించుకుని సోమవారం రోజున భక్తులకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కౌండిన్య గోత్రీకులైన శ్రీమతి, శ్రీ పుల్ల సరిత – లక్ష్మీనారాయణ గౌడ్, అంజనకుమార్, శాన్వి గార్గ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్తీక సోమవారం సందర్భంగా ఆలయానికి తరలివచ్చిన భక్తులందరూ స్వామివారిని దర్శించుకుని, అనంతరం మహా అన్నప్రసాదాన్ని స్వీకరించాలని దాతలు విజ్ఞప్తి చేశారు. భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

గ్రంథాలయ చైర్మన్ అర్జుమంద్ అలీకి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మహాసభలకు ఆహ్వానం

దిలావర్పూర్, నవంబర్ 24 (జనం సాక్షి): టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నిర్మల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 1న నిర్మల్ పట్టణంలోని ఆర్కే కన్వెన్షన్ హాల్లో నిర్వహించనున్న మూడవ జిల్లా మహాసభలకు హాజరుకావాలని గ్రంథాలయ చైర్మన్ అర్జుమంద్ అలీని యూనియన్ నాయకులు ఆహ్వానించారు. ఈ మేరకు యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండూరి రవీందర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు గాండ్ల రాజశేఖర్, ఉపాధ్యక్షులు గుమ్ముల అశోక్ ఆయనను కలిసి మహాసభలకు రావాలని కోరారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా తన వంతుగా కృషి చేయాలని అర్జుమంద్ అలీని జిల్లా అధ్యక్షులు కొండూరి రవీందర్ కోరారు.



అనంతరం యూనియన్ నాయకులు అర్జుమంద్ అలీని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.

భక్త మార్కండేయ శివాలయంలో వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

తాండూర్, నవంబర్ 24(జనం సాక్షి) : కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని తాండూర్ గ్రామంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పరమశివుడికి పంచామృతాలతో మహాభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కోసం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ వేడుకల్లో చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల



శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం అంతా మార్మోగింది. లోకకల్యాణం కోసం, ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

తిర్యాణిలో కమ్యూనిటీ మెడియేషన్ సెంటర్ ప్రారంభం



తిర్యాణి నవంబర్24(జనం సాక్షి) : కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలంలో ఈ నెల 25న కమ్యూనిటీ మెడియేషన్ సెంటర్‌ను ప్రారంభించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అనూష తెలిపారు. గ్రామస్థాయిలో తలెత్తే చిన్నచిన్న వివాదాలను కోర్టుల చుట్టూ తిరగకుండా, ఇరువర్గాల అంగీకారంతో సామరస్యంగా పరిష్కరించుకునేందుకు ఈ కేంద్రం ఎంతగానో దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ఎంపీడీవో గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మరియు పోలీసు అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

రేచినిలో నేటి నుంచి 'ఇందిరమ్మ కుటుంబ బీమా' నమోదు

తాండూర్, నవంబర్ 24(జనం సాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' నమోదు ప్రక్రియ బుధవారం (నవంబర్ 25) ఉదయం 9:00 గంటలకు తాండూర్ మండలం రేచిని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రారంభం కానుంది. అర్హులైన కుటుంబాలకు రూ. 5 లక్షల ఉచిత జీవిత బీమా భరోసా కల్పించే ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామ పంచాయతీ అధికారులు ఒక ప్రకటనలో కోరారు. కుటుంబంలో ఒక్కరికి మాత్రమే: ప్రతి కుటుంబంలో సంపాదించే వ్యక్తి (18 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు) ఈ బీమాకు అర్హులు. నమోదు గడువు: ఈ ప్రత్యేక నమోదు శిబిరాలు డిసెంబర్ 18, 2026 వరకు కొనసాగుతాయి. రేషన్ కార్డు లేనివారు: రేషన్ కార్డు లేని అర్హులైన కుటుంబాలకు కూడా శిబిరంలో ప్రత్యేక దరఖాస్తు ఫారాల ద్వారా నమోదు చేసుకునే అవకాశం కల్పించబడింది.